Regd No. N. 45 / M. 3813

వెల ఒక అణా

102841

గాంధిమహాత్ముని ఉపవాసపు తలపు

గోలకొండపత్రిక

సత్యాగ్రహమును గూర్చి కాంగ్రెసు తీర్మానము

ప్రతి సోమ, గురు వారములందు వెలువడు జాతీయ పత్రిక

సంపుటము ౧౫ హైద్రాబాదు-దక్కన్ శా. శ. ౧౮౬౨ విక్రమసం॥ ఆశ్వీయుజ బ॥౧ (౧౭-౧౦-౧౯౪౦ ఫ.) గురువారము సంచిక ౭౬

నౌకా యుద్ధములు

రాబోవు సత్యాగ్రహానికి గాంధి మహాత్ముని ఉపవాసదీక్ష

పండిత మాలవ్యాగారి లేఖకు మహాత్ముని జవాబు

హరిజన్ పత్రికలో వ్యాసము

బొంబాయి అక్టోబరు ౧౩

"ఇప్పుడు తప్పనిసరిగా ప్రారంభం కాబోవు సత్యాగ్రహసందర్భములో గాంధిమహాత్ముడు ఉపవాసదీక్షబూనవచ్చునని పత్రికలలో ఊహించినదానిలో కొంతసత్యమున్నదని గాంధిమహాత్ముడు నేటికిదినపు హరిజన్ పత్రికలో "సత్యాగ్రహములో ఉపవాసము అనుశీర్షిక క్రింది వ్యాసములో ఒప్పుకొన్నారు. ఉపవాసము ఎంత మాత్రము చేయవద్దని పండితమాలవ్యాగారు తనకు వ్రాసినలేఖనుగూర్చి గాంధిమహాత్ముడు ప్రసంగించుచు ఇట్లు వ్రాసినారు. "నాజీవితకాలంలో ఇంకొకసారి ఉపవాసము చేయవలసిన అవసరము కలుగవచ్చునని నామనస్సుకు తోచినట్టిన్లు నేనుకాంగ్రెసు కార్యవర్గములో నామిత్రులతో చెప్పినాను. నేను అనుకున్నదానికంటె ముందుగానే అది జరుగవచ్చుననికూడ వారితో చెప్పినాను. కాని, నాకు జ్ఞాపకమున్నంతమట్టుకు నేను ఇంతవరకు ఎన్నడును నాబహిరంగ ఉపవాసములలో ఒక్కదానినైనను, ముందుగా అనుకొని చేసియుండలేదు, నేనుఇంతవరకు చేసిన ఉపవాసములన్నియు అప్పటికప్పుడు భగవత్ప్రేరణావలన వచ్చినవే. వాటివలన ఎప్పుడును మంచిఫలము లేకలిగినవి. ఎట్లయినను నేను చేసినఉపవాసముకై ఎన్నడును పశ్చాత్తాపపడను. కాబట్టి పాఠకులు నేను వ్రాసిన ఈవాక్యములుచదివి ఆందోళనపడరని తలచెదను. దేవుడునాకొఱకు ఇంకొకవుపవాసమును విధించియుంచినట్లయిన అదితప్పకుండ రాగలదు, దానివల్ల మేలేచేకూరగలదు. అన్నివిషయాలలోను ఆపరాత్పరుని ఇచ్ఛప్రకారమే జరుగును.

విమాన రిజర్వుదళము

పైలట్లు (విమానమునడుపువారు)గా తయారుకాగోరు యువకులగుముల్కీలనుండి దరఖాస్తులు కావలెను. అట్టివారు యిండియన్ ఎర్ ఫోర్సు లేదా రాయల్ ఎర్ ఫోర్సునందు, కోరినచో ఉద్యోగముచేయుటకు ఒప్పుదల పత్రము యివ్వవలసియుండును. దరఖాస్తులు పంపినవారు ప్రథమమున ఒక స్థానికుల సంఘమువారితో సంప్రతించవలసియుండును. వారిచే ఒప్పుకొనబడిన అభ్యర్థులుమాత్రమే ఎర్ ఫోర్సు సెలెక్షన్ బోర్డువారి వద్దకుపంపబడును. ఈబోర్డువారిచే ఎన్నుకొనబడినవారు విమానము నడుపుటకై యిండియా ప్రభుత్వమువారిచే నిర్ణయించిన ప్రకారము తర్ఫియతు యివ్వబడి, యిండియన్ సివిల్ రిజర్వుదళముగా పర్యర్తుపబడును. దరిఖ్యాస్తు కాదాపు నాలుగునెలల కాలముండును. యిందు 80 గంటలు డూయల్ మరియు సోలో ఎగురుడు మరియు భూమిపై అవసరమగు విషయములును బేగంపేట పోర్టువద్ద లేక యిండియాలోని యితరక్లబ్బులలో నేర్పబడును. యిట్టి పైలట్లను తయారుచేయుటకగు ఖర్చులు మ. ఘ. వ. నిజాంప్రభుత్వమువారిచే భరింపబడునని ఊహించబడుచున్నది. అభ్యర్థులు తర్ఫియతుకొరకై కాలమంతయు వినియోగించవలసియుండును. వారికి కొంత భత్యమియ్యబడును. అభ్యర్థుల వయస్సు 18నుండి26 సంవత్సరముల మధ్యయుండవలెను. మెట్రిక్యులేషన్ కు తక్కువగాకుండ విద్యకలిగి యుండవలయును. దరఖాస్తుచేయువారు యీక్రిందివివరములను విపులముగా తెలుపవలయును.

1. వయస్సు
2. విద్యాప్రవేశము
3. కుటుంబసంబంధములు మొదలగునవి

యూనివర్సిటీడిగ్రీపొంది, ఆటలయందు వ్యాయామక్రీడలయందు ఎక్కువ ప్రవేశముండినవారికి లేదా యిదివరకు విమానములను నడుపుటయందు ప్రవేశమున్నవారికి ప్రాధాన్యతయివ్వబడును. దరఖాస్తుదారులందరికి గణితమునందు మంచిజ్ఞానము, ఇంగ్లీషుబాగా మాట్లాడగలిగి యుండవలయును (ఉర్దూ వాయను మాట్లాడను వచ్చియుండుట ముఖ్యము) దరఖాస్తులు 25 అక్టోబరు 1940 తేదిలోగా ఎర్ నూవరింటెండెంటు, మ. ఘ. వ. నిజాంస్టేటురైల్వేవద్దకు పంపవలయును,

సత్యాగ్రహ విధానము

కాంగ్రెసు కార్యసంఘనిర్ణయం

వార్థా, అక్టోబరు ౧౩

ముందుజరుగవలసిన సత్యాగ్రహమునుగురించి గాంధిమహాత్ముడు నిర్ణయించినవిధానమును నేడు భారతకాంగ్రెసు సంఘమువారామోదించినారు దీనినిగురించి వారిట్లుఒకప్రకటనచేసినారు:-

"గాంధిమహాత్ముడు కోరినందున మొన్నటినుండి వర్ధాలో భారతకాంగ్రెసు కార్యసంఘమువారు సమావేశమగుచున్నారు. తనకునురాజప్రతినిధికిని జరిగిన సంభాషణల వివరములన్నిటిని మహాత్ముడుసభలో తెలియజేసినాడు. ముందు జరుగవలసిన సత్యాగ్రహమునుగురించితాను నిర్ణయించినవి యనును కార్యసంఘమువా రామోదించినారు,

"దేశములో అన్నికాంగ్రెసు సంఘములవారును కాంగ్రెసువారందరును గాంధిమహాత్ముని ఉత్తరువులప్రకారమే పనిచేయుచుండవలెనియు తిరిగివారందరును మహాత్మునికి సర్వవిధముల సహాయముచేయుచుండవలెనియు బొంబాయిలోనే భారతకాంగ్రెసుసంఘమువారు దేశములో అన్నికాంగ్రెసు సంఘములకు తెలియజేసిరి గనుక ఆప్రకారముగా దేశములో కాంగ్రెసువారందరు మహాత్ముని ఆజ్ఞలను సరిగా నెరవేర్చుచుండవలెనని యీసభవారు మరిఒకసారి దేశములో కాంగ్రెసువారినందరిని కోరుచున్నారు.

వ్యష్టిసత్యాగ్రహము

ఇప్పుడు గాంధిమహాత్ముడు తనకేవరిమీద గట్టినమ్మకమున్నదో అటువంటి కొంతమంది నాయకులకుమాత్రమే సత్యాగ్రహముచేయుటకు అనుమతించును. వారిపేర్లను మహాత్ముడు ప్రకటింస్తాను. వారుతప్పయితరులెవరు సత్యాగ్రహము చేయగూడదు."

జాబితా

అహింసయందు మిక్కిలిగట్టినమ్మకముగల గలవారిని తనకుతోచినకొంతమందిపేర్ల జాబితాను గాంధిమహాత్ముడు తయారుచేసితపేర్లను కార్యసంఘమువారికి తెలియజేసెననియు, సత్యాగ్రహములో గాంధిమహాత్ముని ఆశ్రమములోవున్న [illegible] జాబితాలో మొట్టమొదట చేర్చబడియున్నది.

మహాత్ముడు సత్యాగ్రహవిధానమును ముందుగా [illegible] తెలియజేయును. ప్రభుత్వమువారితో సమాధానపడవలెనను వుద్దేశ్యమురెఉంతమాత్రము లేదు

విక్టోరియాబొమ్మ రూపాయలు చెల్లని రోజులు

రాబోవు మార్చినెల ౩౧వ తేదినుండి విక్టోరియాబొమ్మయుండే కల్దారురూపాయిలు, అర్ధరూపాయిలను ప్రభుత్వపుఖజానాలలోను టపాఖానాలలోను సెప్టెంబరు ౩౦వ తేదివరకు తీసికొనబడునేకాని ఇతరత్రచెల్లవు, అటుతర్వాత మరల తెలుపబడునంతవరకు బొంబాయి కలకత్తాలలో రిజర్వుబాంకులలో నాణ్యములు బయటికి పంపించు ఆఫీసులలో మాత్రమే చెల్లును.

బరారు, రాయలసీమ, సర్కారులపై

హైదరాబాదు సంస్థానహక్కు

"హరిజన్"లో గాంధీమహాత్ముని వ్యాసము

అక్టోబరు౧౩వ తేదినాటి "హరిజన్" పత్రికలో గాంధీమహాత్ముడు దత్తమండలాలు, ఉత్తర సర్కారులు మున్నగునవి హైదరాబాదు సంస్థానముతో చేరవలసినవని నవాబ్ బహదర్ యార్ జంగుగారిటీవల చేయుచున్న ప్రచారమునకు సమాధాన మిచ్చినారు, ఆ వ్యాసమీ దిగువ ప్రకటించబడుచున్నది:-

"ఏదోయొకసాకుతో ఆంగ్లేయులు తీసికొనినట్టి బరారు, రాయలసీమ, కర్ణాటక దేశము మున్నగువాటిపై హైదరాబాదుకు హక్కున్నదనువిషయములో మీరేమిచెప్పెదరు?"

అనుప్రశ్నకు సమాధానము చెప్పవలసియున్నది. అవిఆంగ్లేయులు తీసికొనినవేకాబట్టిహక్కువారికిలేదన్నమాటయే. కాని న్యాయముచెప్పవలసినదని నన్ను కోరినచో- ఆయాప్రదేశములలో నిజనులయిష్టమునకువదలవలెననిమాత్రమే నేను చెప్పకలను. అదొక్కన్యాయమే నాకు తెలుసును.

కాని ఆట్టిచర్చయంతయు తర్కచర్చమాత్రమేయని నాసూచన. ప్రకృతిచే ఒక్కటే భూఖండమైన భారతదేశమునకు స్వాతంత్ర్యముసిద్ధించినచో (అదిఎప్పుడో ఒకరోజు సిద్ధించగలదు) దేశమందలి ప్రతిభాగముకూడ స్వతంత్రమేకాగలదు. స్వాతంత్ర్యమును అహింసచేసాధించినట్లయిన, దేశమందలి భాగములన్నియు సంతోషముతో [illegible] కేంద్ర ప్రభుత్వమునకులోబడి సంపూర్ణ సామరస్యముతో పనిచేయుచుండగలవు. ఆకేంద్ర ప్రభుత్వమునకు అధికారము, నాసియందు దేశమందలి భాగములన్నియు విశ్వాసముంచుటవలననే కలుగును స్వాతంత్ర్యమును ఆయుధబలముచే పొందినచో, అందరిలోకి బలవత్తమమైనవారు భారతదేశమునంతటిని పరిపాలింతురు. అదినాకు తెలిసినంతలో హైదరాబాదే అయియుండవచ్చును. పెద్దసంస్థానములును చిన్నసంస్థానములును ఇష్టమున్నను లేకున్నను బ్రిటిష్ అధికారమునుండి విముక్తికాగలవు. అవియన్నియు స్వతంత్రముగనుండుటకుపోరాడగలవు బలవత్తరమైనవారికి లొంగిపోవును. అప్పుడు బలవత్తరమైనవారు భారతదేశ చక్రవర్తిగా నుండగలరు. ఇట్లుజరుగుటకు నిరాయుధులైన లక్షలకొలదిమంది సాయుధసంస్థానపరివారములకు సాష్టాంగపడవలసియుండును. ఇంకను అనేకసంగతులుజరుగవచ్చును. బ్రిటిషు సేనలోని భారతీయసేనకు తనకు అధికారకాంక్షకలిగి [illegible] అనిపించును. తానుస్వతంత్రముగా భారతదేశమునకు దొరయగును. ముసల్మానుసైనికులుండవచ్చును, సిక్కుసైనికులుండవచ్చును, ఘూర్ఖాసైనికులుండవచ్చును, రాజపుత్రసైనికులుండవచ్చును. వీరందరును కలిసి వారిలో ఒకరితో పొత్తుకొనవచ్చును. లేదా ఏదోయొకజాతియొక్కనుత్రోత్రం సంస్థానాధిపతుల నొక్కొక్కట్లుగా [illegible] ను. దొంకినదోచుకొనుటకుగాని లేదా ప్రభుత్వాధికారము చేపొందుటకుగాని సరిహద్దునుండిపోరాడుజాతులు భారతదేశముమీదికి రావచ్చును.

కాంగ్రెసులో అహింసఅనేదిఏమైనా ఉన్నచో అదిభారతదేశమంతటను శాంతి స్థాపించుటకై యున్నదనుచు వరణించగలదు. పోరాడు వర్గములన్నియు, ఒకకేంద్రాధికారముయొక్క నైతికశక్తికి తమంతటతాము లొంగిపోవుటవల్ల అనేకవిధముల లాభము లుండవచ్చునని తలచుటయు అసాధ్యముకాదు. ఇట్లగుటకువిధేయతకలిగి, రాజకీయవివేకముగల ప్రజలందరికిని ఓటుహక్కుండవలెను, మరియు వర్గద్వేషములను, మతద్వేషములను మరలతలయెత్తకుండ అధఃపాతాళమునకు అణగద్రొక్కవలెను.

కాని ఇదిజరుగకపోవచ్చును. ఇప్పుడున్న స్థితిమారిన సంతోషమునకు అవకాశములేదు. కాని నేను విశ్వాసముతో జీవించువాడను. విశ్వాసమునకు అన్నియుసాధ్యములే. కాని అన్నిటికంటె గొప్ప చెడుసంభవించుననియు, దేశములో అరాచకమున్నదనియు తలచినచో, భగవంతుడుస్వర్గములోనున్నట్లే భూలోకమునందున్నచో, దేనినో ఒకదానిని తెల్పుటకు నేనుజీవించియుండవని మీరనవచ్చును. నాదుర్బలములైన కనుచేయులతో అరాచకమును అరికట్టుటకు ప్రయత్నము చేసి విఫలుడనై నేనాఅరాజక జ్యోతిలో మరణించుగలను. కానిఅరాజకము కానట్టి బ్రిటిషు పాలనముకాని మరేవిదేశీయ పాలనముగాని వదలకొని మీరు అరాజకమును కోరుచుందురని నన్ను ముందుగామీరడుగుచో, నేనుసంకోచములేకుండ అరాజకముకే, తనసామంతులైన సంస్థానాధీశుల సహాయముతో గాని, సరిహద్దు ముసల్మానుజాతులతోడ్పాటుతో గాని పాలించు నిజాం గారి పాలనను గాని వరించెదను. నాయుద్ధప్రకారము అది సంపూర్ణముగా దేశీయమగును. అదిస్వరాజ్యము అనబడుటకు చాలనూరమైనదైనను, ఇంటిపాలన నాకుండును. ఈ విధంగా తక్కువ దర్జాకు ప్రాముఖ్యతనిచ్చియున్నను వాస్తవస్థితి తెలుసుకొనవలసివచ్చినపుడు, నేను మరణించునిమినశిథిలిన నేను, లేదా ప్రజలకొరకు, ప్రజలచే, ప్రజలు చేయు పాలనలోనైన నుండెదను. అనగా నిష్కల్మషమైన అహింసాపాలనమన్నమాట కాబట్టినా అహింసప్రకృతి ఉన్నతోచేయబడినదిగాక ఉక్కుకంటె కఠినతరమైన లోహముతో చేయబడినదైయున్నదని మీకు తెలియగలదు అయినను ఇదిప్రకృతిఉన్నంతకంటె మెత్తనిది. నాసిద్ధాంతము నాటి.

ఈ తీవ్రమైన స్థలలో సంస్థానాధీశులెట్లుండగలరు [illegible]. అహింసయొక్క అంతరార్థమును మీరుపరిపూర్ణముగా గ్రహించినచో అట్టిప్రశ్నయే [illegible] యుండదు. ఎందుకనగా, ఆయుధసహాయములేని కేంద్రప్రభుత్వము యొక్క నైతికమైనపలుకుబడికి విధేయులైయుండు సంస్థానాధీశులు ప్రజాసేవకులుగా గౌరవస్థానమును ధరించవచ్చును. [illegible] సంతోషముతో చేయుటకు [illegible] అంతకంటెఎక్కువ [illegible]. ఈవిధముగా మ. ఘ. వ. నిజాం గారు ప్రజలెన్నుకొన్న ప్రజాసేవకులుగా నుండగలరు. అప్పుడు, వారిప్రజలు ఇష్టమున్నను లేకున్నను ఇప్పుడు వారసరిహద్దులలోనుండే [illegible]

గాంధీ [illegible]

సిద్ధిపల్లెశ్వరాంధ్ర భాషానిలయము

(రేమిడిచర్ల)

(విలేఖరి)

చ॥ ౬-౧-౫౦ ఫ

మధిరతాలూకాకుచెందిన రేమిడిచర్లగ్రామములో నిన్న అనగా విజయదశమి (౫-౧-౫౦ ఫ) దినమున, శ్రీ సిద్ధిమల్లేశ్వరాంధ్ర భాషానిలయమున సమావేశముజరిగెను. అందు ఈ క్రింది విషయములు తీర్మానించబడెను:

అయితరాజు కొండలరావుగారి తెనుగు పుస్తకనిఘంటువుకొరకు అయిన తగ్గింపుఖరీదు సుమారు (౪)లు హాలీలఖర్చును భాషానిలయసంఘము వారంగీకరించిరి.

భాషాభిమానముంచి సమతము పత్రికలను తగ్గింపుచందాను అనుగ్రహించిన, అన్నట్లు హిందుటకు అంగీకరించిన పత్రికాధిపతులను. పత్రికా ప్రచురణమునమను కృతజ్ఞతలసంపుటను కార్యదర్శికి అధికారమిచ్చిరి.

మద్యపాననిరోధక సంఘస్థాపన

హైద్రాబాదు మద్యపాననిరోధక కేంద్ర సంఘమువారి నెం ౧ వ ౧-౧-౫౦- ఫసలీ అనుజ్ఞాపత్రమునుసరించి ఈ గ్రామమందు ఈ సంఘము స్థాపింపబడినది. ఇది మధిరతాలూకా గ్రామములకుమాత్రమే వర్తించును ఈ సంఘకార్యనిర్వాహకుల ఎన్నికలిట్లు జరిగినవి:

అధ్యక్షులు శ్రీయుత జేంబొట్ల అనంతపద్మనాభశాస్త్రి హైకోర్టువకీలుగారు, ఉపాధ్యక్షులు. శ్రీయుత రేమిటిచర్ల దివాకరరావుగారు, కార్యదర్శి శ్రీయుత రేమిడిచర్ల వెంకటకృష్ణారావుగారు.

ప్రభుత్వపాఠశాలావిద్యార్థులకు బహుమతులు.

ఈపాఠశాలయందు విద్యార్థులకు దసరాదినమున బహుమతులను భాషానిలయపక్షమున నొసగుట ఆచారమైయుండెను కాని ఈ మధ్యకాలమున జరుగుటలేదు. ఈ సంవత్సరము మరల ఆచరణమ తేబడినది. ఈ సత్కార్యమునకై నిజాంప్రభుత్వం వరంగల్ జిల్లా విద్యాశాఖ ముహత్మింగారినుంచి ప్రప్రథమననే అనుజ్ఞపొందబడినది. ఉపాధ్యాయులియుపరుద తగుభాషాభిమానముంచి బాలబాలికలు పాఠశాలకువచ్చునట్లు ఏర్పాటుచేసిరి. సుమారు ౮౦ బాలబాలికలు హాజరైరి. భగవత్ప్రార్థనతో సభప్రారంభింపబడినది మా గ్రామమందున్న ఫఖరుద్దీన్ సాహెబు ఒంగ్లాకునాయబు అమీను గారున్ను మాకోరికను త్రోసివేయక పాఠశాలాభవనమున కు దయచేసి అభిమానముంచిరి. పిల్లలకుబహుమతుల నొసగటకుముందు ప్రభుభక్తిఆభ్యాసమునుగురించి శ్రీయుత. పద్మనాభశాస్త్రి వకీలుగారుపిల్లలభాషలో ఉపన్యసించిరి. పిదపవిద్యార్థులకు పలకలు, బలపములు, కలములు, పెన్సిళ్లు, తెల్లకాగితములు పుస్తకములు, చాక్లెటుబిళ్లలు, అరటిపండ్లు ఫఖరుద్దీన్ సాహెబుగారిచేత ఇప్పించబడినవి.

దసరాఉత్సవములు

వరంగల్లు, హన్మకొండలలో

ప్రతిసంవత్సరము ఆశ్వీజశు ౧౦॥ రోజున, దసరాలో ఆయుధపూజయొనర్చు ఆచారమున్నది. కాని యీవిక్రమసం॥ ఆశీజశు ౧౦ గురువారంనాటి విజయదశమికిమాత్రము ప్రభుత్వముహూర నగరోత్సవములకుమాత్రము హుకుంరద్దుచేసి ౯-౧౦-౪౦ ఉదయం ౧-౨ గంటలనుండి. ౧౧-౧౦-౪౦ రాత్రి ౧-౨ గంటలవరకు (౧౪౫) వ సెక్షన్ (అనగా కత్తి, కర్రె, తుపాకి పట్టుకూడదు, అట్లుపట్టినవారు లాప్రకారం శిక్షింపబడుదురని భావార్థ)ప్రయోగించిరి, ఈ విషయం తెలిసినవెంటనే హన్మకొండ, వరంగలు ప్రముఖులు ఆయుధముల పూజించుదినము కావున ఆయుధముల కనుమతియివ్వమనికోరిరి. కాని విఫలులైరి. పిమ్మట సర్కారుహుకుంప్రకారము గ్రంథములమాత్రము విధిలేక ఊరిలోనుప్పి దేవాలయములలో ప్రవేశించిరి. వరంగలుప్రజలుకొందరు జమ్మికిపోయిరికాని హన్మకొండవారు మాత్రము జమ్మికిపోవుట పూర్తిగామానివేసిరి.

... ...

సికింద్రాబాదులో

ఈ సంవత్సరం హైద్రాబాదులో కత్తులుదసరాఊరేగింపులో పట్టుకొనిపోగూడదను ఆజ్ఞ అయినందున హైద్రాబాదునగరంలో హిందువులుతమ ఉత్సవములనన్నింటిని మానుకొనిరి. ఒకసిక్కు లఊరేగింపుమాత్రం కత్తులతోచేయబడెను ఈకారణంచేత సికింద్రాబాదు దసరాకు ప్రాముఖ్యతకలిగెను. హైద్రాబాదుహిందువులు వందలకొద్దిగాసికింద్రాబాదుఉత్సవంలో పాల్గొనుటకువెళ్లిరి. దసరాసాయంకాలం సికింద్రాబాదుహిందువులు నానావీథులలోనుండి గొప్పఊరేగింపుచేసిరి. వీథులన్నియు అలంకృతులైన స్త్రీపురుషులచేతను, ప్రేక్షకులచేతనునిండియుండెను. సుమారు ౪ వేలమంది ఊరేగింపులో పాల్గొనిరి. ఆర్యసమాజంవారును తదితర హిందువులునుకలిసి యీఊరేగింపుచేసిరి. బాజీకిషన్‌రావు వకీలుగారు తెల్లగుఱ్ఱాన్నిఎక్కి ఓంఝండాను ఎత్తిపట్టుకొని ఊరేగింపుననడిపిరి. వారు గంధీటోపీని, వేస్టుకోటును ఖాదిఅంగీని ధరించియుండిరి ఊరేగింపునముందు కిషన్‌రావుగారు దసరాప్రాముఖ్యతనుగురించి ఉపన్యసించిరి. ఇదియుద్ధోత్సవం హిందువులలో క్షత్రియులు ఈనాటినుండియే యుద్ధయాత్రలను ప్రారంభించుచుండిరి. బ్రిటిషువారికి మనంసహాయంచేయవలెను. మరియు మనదేశరక్షణానికి సిద్ధంగా ఉండవలెను. అని ఉపన్యసించిరి.

ఆర్యసమాజ నూతన కార్యవర్గము

ఖమ్మంమెట్టు ౧౦-౧౦-౧౯౪౦

(ఒక విలేఖరి)

బుధవారం ౯-౧౦-౧౯౪౦ తేదీన ఆర్యసమాజమందిరమున సాయంత్రం ఆయిదుగంటలకు శ్రీమాన్ పండిత కేశవార్యశాస్త్రి, పండిత పి. నారాయణరెడ్డి, పండిత జయదేవువేదాలంకారుగార్లు "ఆర్యసమాజమన నేమి" యనువిషయమును గురించి హిందీ తెనుగుభాషలయందుపన్యసించిరి గురువారం విజయదశమి వుదయం ఎనిమిదిగంటలకుగురువారు పండిత జయదేవువేదాలంకారు, పండిత కేశవార్యశాస్త్రిగారు విజయదశమి పండుగనుగురించి విపులముగ వ్యాఖ్యానమొనర్చిరి, తరువాత ఆయిదుగురికి పండిత కేశవార్యశాస్త్రిగారు యజ్ఞోపవీతధారణమొనర్చిరి,

అంతరంగ సభాసమావేశము

సాయంత్రం నాల్గున్నరగంటలకు శ్రీమాన్ రామనారాయణగారి అధ్యక్షతక్రింద అంతరంగ సభాసమావేశము ప్రారంభింపబడెను. సభకు ఎనిమిదిమందిసభ్యులు హాజరైరి. ఆర్యసమాజము ద్వారా ఆర్యపాఠశాలనొకటి స్థాపించుటకును, అందుహిందీభాష నేర్పబడుటకును తీర్మానించనైనది. ఆర్య పాఠశాలనడిపించుటకు అయిదుగురు సభ్యులతోగూడిననొక ఉపసంఘమేర్పాటు చేయబడినది.

యీక్రిందవ్రాయబడినవారిని ఉపసంఘమునకు సభ్యులుగా ఎన్నుకోనైనది:-

౧. శ్రీమాన్ రామనారాయణరావుగారు
౨. ,, వేంకటకిషన్‌రావువకీలుగారు
౩. ,, ఆకుల పూర్ణానందంగారు,
౪. ,, బి. వి. రంగారెడ్డిగారు,
౫. ,, చిట్టిపల్లి నరసింహంగారు.

పై ప్రకారం ఏకగ్రీవముగా నంగీకరింపబడెను:-

తదనంతరము శాంతిపాఠముతో సభముగించబడెను.

దేవాలయ భ్రష్టత్వము

మహబూబునగరం, అజూరు ౧

(స్వ. వి.)

పాతపాలమూరికి సమీపముననుండు కనకాద్రిగుట్టపై పూర్వకాలమునుండి ఈశ్వర ఆలయముండెడిది. ఆపరిసరగ్రామవాసులు పూజకై అప్పుడప్పుడు వెళ్లి సమారాధనలు, అన్నపానములు సలుపుచుండువాడుక.

మూడునాలుగుమాసములనుండి ఏలాటిసమారాధనలుజరుగలేదు. ప్రతిసంవత్సరము వ్యవసాయదారులు తమపైరులకు ఏలాటితెగులుతగులకుండఆగుట్టపైనుండు గండపునీరును తెచ్చి పోయుచుండెడివారు. యథాప్రకారము ఈసంవత్సరము నానీరుకై ఒకవ్యవసాయదారుడు, తుల్జారాం అనేవాడు గుట్టపైకివెళ్ళెను. శివాలయము శిథిలమై, మందిరమంతయు ఛిన్నభిన్నమైపడిపోయినది. లింగముకూడ స్వస్థానమునుండి ఊడదీయబడియున్నది.

గుట్టక్రింద వ్యవసాయదారులనువిచారించగా, కొందరువారికి తెలియదనియు, కొందరుమండగీండ్రుమేకలనుమేపుటకైగుట్టపైకివెళ్లుచుండిరివారేపడగొట్టియుండవచ్చునని తెల్పిరి. విశదముగా ఎవరిచేఇట్టికార్యముజరుపబడినదో తెలియకున్నది ఇట్టిఅన్యాయచర్య విచారకరమే.

జీవహింస

నూరపల్లి తా॥ వాఖాల్ అజూరు ౧

కొలది కాలముక్రిందట యాత్రావిశేషార్థమై నన్నొక స్నేహితుడు అన్నారంయూసుబుసాహెబు సన్నిధికి తీసుకొనివెళ్ళెను. అచ్చటివిశేషములు ప్రతిశుక్రవారం అసంఖ్యాకములగు గొర్రెపోతులను, మేకపోతులను కోసి గుండమునిండా రక్తమునింపుదురు. అదియేదేవునిఆరగింపట. ఆరక్తముచూచినది మొదలు నాశరీరము కంపించి నాలోనే నిందించుకొని తిరిగివచ్చితిని.

ఘంటా రంగారెడ్డి.

వరంగల్లు వర్తక సంఘము

విద్యా ప్రోత్సాహము

ఈపురమందొక సంవత్సరముక్రిందట వర్తకసంఘము స్థాపింపబడినది. పిమ్మట నియమముల తయారుచేసుకొని విక్రమసంవత్సర చైత్రమాసమునుండి నియమబద్ధమగు నధికారవర్గము ద్వారా సంఘము నడిపింపబడుచున్నది.

మావర్తకసంఘముద్వారా యీ పురమునగల ఆర్గ్లోపాఠశాలల సంస్థితులను విచారించగా ౩౫ పాఠశాలలలో ౧౨౦౦మందివిద్యార్థు లాంధ్రభాష నభ్యసించుచున్నటుల తెలియవచ్చినది. అందొక సంస్కృత పాఠశాలకూడాకలదు.వీరలకు ప్రోత్సాహ మొసంగవలెనని నిశ్చయించుకొని ఈ యీ శు॥ ౧౦ నుండి వర్తకసంఘములోజేరిన యీక్రింది ఉపసంఘసభ్యులద్వారా విమర్శించి ప్రతిదినము దాదాపు ౨౦౦మందివిద్యార్థులను రప్పించి బాలురకు మధురాహారమును ప్రధానోపాధ్యాయునకు వస్త్రదానమును యిచ్చుటకు తీర్మానించి నూరురూపాయీలవ్యయపెట్టుటకు నంగీకరించియున్నారు.

ఉపసంఘము

౧ శ్రీయుత మాదిరాజురామకోటేశ్వరరావుగారు
౨ ,, కేసర్ల లక్ష్మయ్యగారు,
౩ ,, కూరు రంగయ్యగారు,

కరువు

(ఒక విలేఖరి) అజూరు ౧

వరంగల్లుజిల్లాలో పాఖాల తాలూకాలో గత సం॥ రము అనావృష్టివల్ల జనులు క్షుద్బాధాపీడితులైవిలవిలలాడిరి. యీసంవత్సరము అతివృష్టిచే పూర్వ సస్యములు జాలుబట్టి పావలపంటకూడా తేలలేదు, వరిపైరులుకూడా ఆరుద్ర, పునర్వసు. పుష్యమిలలో నాటుబెట్టినవి కొంచెము తెగులుబెట్ట ఆశ్లేషలోవేసినవాట్లు పూర్తిగా తెగులుబెట్టి రోగమాక్రమించి. విత్తనము కూడా వెళ్లేటట్లులేదు. ఇందులో కొన్నిటికి మాఫీకొరకు యత్నముచేయుదమన్న డబ్బులేదు. కావునప్రభుత్వమువారు మాదురవస్థపరికించి మాపాయలలోకొంతభాగము మాఫీ చేయగలరని యీబీదరైతుల ప్రార్థన.

గాంధి మహాత్ముని జన్మదినోత్సవములు

ఖద్దరు దీక్షలు, హరిజన సేవలు

మహబూబునగరం

(స్వ. వి.)

మహబూబునగరం అక్టోబరు ౩౦

౩ వ అక్టోబరు గురువారమురోజు సాయంత్రము ౫గంటలనుండి ఇక్కడ మామిడాకుల తోరణములుకట్టిన మండపములో గాంధిమహాత్ముని జన్మదినోత్సవసందర్భమున శ్రీ యం. కోదండరామారావుగారి అధ్యక్షతక్రింద ఒకబహిరంగ సభ జరుపబడెను. శ్రీఏగూరు చిన్నప్ప గారు కార్యదర్శిత్వము వహించిరి. ఈ సభకు ౨౦౦ జనము వచ్చెను,

గాంధిమహాత్ముని చిత్రపటమును పూలమాలలతో నలంకరించిరి. శ్రీమంత్రిప్రగడ వెంకటేశ్వరరావుగారు ప్రార్థనాగీతావళిపాడిరి. అధ్యక్షులవారుపన్యసిస్తూ మహాత్మాగారి మాహాత్మ్యమును వెల్లడించిరి. "శ్రీవారికి ఇంతగొప్పతనమురావటానికి కారణమేమన, వారు సత్యముతప్పనివారు, భూతదయగలవారు, తమయందున్న దుర్గుణము లన్ని నశింపజేసి, నిరాడంబరజీవితములో తనను విచారించువారందరికి రాజనీతులనుపదేశిస్తూ, కలియుగధర్మరాజుగా ప్రవర్తిస్తూ, ధర్మసంస్థాపనకై పాటుపడుచున్న మహనీయుడు. శ్రీవారు ఇతరులకు వశ్యముకానివారు. కాని వారి యాత్మశక్తికి ఏలాటికఠినహృదయుడైనను పాదదాసుడు కావలసినదే. ఇదే వారి గొప్పతనము.

వీరు నిరాడంబరులుకావున వీరుస్వంతముగా రాట్నముతో నూలువడికి, మగ్గముపై నేయబడిన దుస్తులనుమాత్రమే ధరింతురు.

వీరిసత్యము అహింసాతత్వమే, వీరి యశశ్చంద్రికలను ప్రపంచమంతటను ప్రకాశింపచేయుచున్నవి" అని అధ్యక్షులవారు నుడివిరి.

శ్రీ పి, హనుమంతరావువకీలుగారు వారి స్వంతయనుభవమును తెలుపుచు, శ్రీవారియాజ్ఞప్రకారము తమన్నేహితులలో ఇకముందునుండి ఖాదీదుస్తులను కట్టగలనని ప్రమాణముచేసి అరీతిగా నడుచుకొనుచున్నామనిరి. శ్రీవారి ఉపదేశమేమనగా ఎవరికేగాని దుర్గుణములున్న అందరియెడుట ప్రమాణముచేసి ఒకఒకదుర్గుణమును వదలవలయునని సెలవిచ్చియున్నారు.

శ్రీమంత్రిప్రగడ వెంకటేశ్వరరావుగారు కొన్ని ప్రశంసాగీతములను పాడుచు ఎట్టిపురుషుడైనను తనదుర్గుణమునువీడి మహాత్ముడుకావచ్చునని చెప్పిరి.

శ్రీ .ఏ. చెన్నకేశవులు గారు శ్రీవారి అహింసాతత్వమును , భూతదయనుగూర్చి కొంతముచ్చటించిరి.. వారిక్షేమురారోగ్యమునుగూర్చి భగవంతుని ప్రార్థించిరి.

శ్రీనందగిరి వెంకట్రావువకీలుగారు శ్రీవారి ఉపవాసదినమునుగూర్చియు వారి సత్కృత్యముల నుగూర్చియు ఉపన్యసిస్తూ మీరాబాయి అనునామె శాంతితనుసంపాదించుకొనుటకై ఇంగ్లాండును వీడి ఈమహాత్మాగారికి శుశ్రూష సలుపుచున్నదని నుడివిరి.

... ...

జగిత్యాల

(విలేఖరి)

అక్టోబరు, ౫

౨వ అక్టోబరు దినము మా గ్రామమున మహాత్మా గాంధిగారి జన్మదిన మహోత్సవమును జగిత్యాల వైశ్యయువజనసంఘమువారు బ్ర. శ్రీ. కవికిశోర జవ్వాజి సుబ్బారాయ సిద్ధాంతి (దక్షిణ వైశ్యపత్రికాసంపాదకులు) గారి యధ్యక్షతక్రింద శ్రీయుత జవ్వాజిపుల్లయ్యగుప్తగారి ధర్మశాలలో బహుజనసమావేశమున జరిపించినారు. మహాత్ముని ఛాయాపటము ను నెలకొల్పి ప్రార్థనాగీతములు గావించి రాట్నముపై నూలువడియు ప్రదర్శనముజరిపిరి. అధ్యక్షమహాశయులనాజ్ఞపై నిక్కల రామసింహకవిగారును, శ్రీగుండా రాములుగుప్తగారును, క్లుప్తముగా వారిజీవితచరిత్రనుగురించియు, యువకుల కర్తవ్యములనుగురించి యుపన్యసించిరి. తర్వాతఅధ్యక్షులవారు తగువిధముల ప్రబోధమొనర్చి మంగళవాక్యములతో సభముగించిరి. ఈ వేడుక సందర్భమున మహాత్మునికి ఆయురారోగ్యాభివృద్ధికిగాను సుమారు ౫౦౦ – ౭౦౦ బీద హరిజనులకు అన్నదానమును ౧౦౦–౧౨౫వరకుండి వికలాంగులకు ఖద్దరువస్త్రదానమును గావించిరి. దీనియందు చాలవరకు స్థానికవైశ్యులు సహాయము గావించిరి, యువకులు, అధ్యక్షులును, శ్రీయుత యస్.వి, సంగయ్యగుప్తగారును, కార్యదర్శియగు బి.వెంకన్నగుప్తగారును నీకార్యమును నేలోపముగలుగకుండ నివర్తించినందులకు వారెంతయు స్తుత్యార్హులు.

... ...

వరంగల్లు

(ఒకవిలేఖరి)

౭–౧౦–౪౦ తేదిన వరంగల్లులో గిర్మాజిపేటలో చేరియున్న శ్రీసీతారామస్వామివారిదేవాలయములో శ్రీతూముపరద రాజులగారిఅధ్యక్షతక్రింద ఆంధ్రవిద్యార్థిసంఘమువారు అత్యుత్సాహముతో. జయప్రదముగా, గాంధిజయంతి జరిపిరి. ఈసభలో జాతీయగీతములు పాడినవారికిన్ని, ఉపన్యాసములపోటీలో గెలుపొందినవారికిని హన్మకొండ కే. అత్మన్రసింహరావుగారు రజితపతకములను, గాంధిజీవితపుస్తకములను బహూకరించిరి.

... ...

హన్మకొండ

(ఒకవిలేఖరి)

౨–౧౦–౪౦ తేదిన ఉదయం ౯ గంటలకు ఇక్కడ రెడ్డివసతిగృహమున బీదపిల్లలకు శ్రీకాకిరాల శ్రీనివాసరావుగారిచే కొనంగబడిన ఖాదీదుస్తులతొడిగించి, శ్రీగార్లపాటిరాఘవరెడ్డిగారిచే వ్రాయబడినగీతములపాడుచు, అందరు మల్కి–ఖద్దరు వస్త్రాలయముచేరి, కొంతఖద్దరు తీసుకొని పురవీధులలోతిరిగి విక్రయించిరి. శ్రీయుత ఇ. మధుసూదనరావుగారు, శ్రీమాఢాయగ్రీవాచార్యుల గారు ఖద్దరు అమ్మకమునకు చాలతోడ్పడిరి.

క్రొత్తసంస్థల ప్రారంభోత్సవాలు

దేశోద్ధారకహరిజన పాఠశాల వర్థంతి

(ఒక విలేఖరి)

ఖమ్మంమెట్టు, ౧౧.౧౦–౪౦

హరిజనసేవాసంఘమువారు గతసంవత్సరము విజయదశమిన స్థాపించిన దేశోద్ధారక హరిజన పాఠశాలవర్థంతి నిన్న సాయంత్రంజరిపారు. ఈ సందర్భంలో శ్రీగుడుగుంట్ల కృష్ణమూర్తిగారు, హరిజన బాలికలకును. శ్రీరావిళ్ల శంకరయ్యగారు బాలురకును దుస్తులుకుట్టించి యిచ్చినారు. డాక్టరు రామచంద్రరావుగారు విద్యార్థులకు మిఠాయిని పంచిపెట్టినారు.

బాలికాపాఠశాల ప్రారంభోత్సవము

ప్రభుత్వమువారు హిందూ బాలికాపాఠశాలను మహమ్మదీయ బాలికాపాఠశాలలో కలిపివేసినతరువాత బాలికల విద్యాభ్యాసమునకు వేరేఅవకాశములు లేకపోవుటవల్ల ప్రజలపక్షముననే "ఆంధ్రబాలికా పాఠశాల" అనేపేరపాఠశాలను స్థాపించినారు. సభాధ్యక్షులు శ్రీ కల్వకోలను సత్యనారాయణగారు ముఖ్యకార్యకర్తలు. శ్రీ వేముగంటి రాంకిషన్‌రావు కల్యాల వెంకటరాజారాం, డాక్టరు సీతారాంరావుగార్లు.

హిందీ పాఠశాల ప్రారంభోత్సవము

ఆర్యసమాజమువారు నిన్న సెలకొల్పు మిన్న హిందీఉచితపాఠశాల ప్రారంభోత్సవము జరిపించారు. ఆసందర్భంలోనే పురప్రముఖులకు అల్పాహారవిందును యిచ్చినారు,

డాక్టరు సత్యనారాయణరావుగారి వైద్యశాలవార్షికోత్సవము, పి.రాంజనేయు రైస్‌మిల్ ప్రారంభోత్సవము నిన్న నేరవేరినవి.

ఈయేట విజయదశమి చాలావిజయవంతంగాజరిగింది.

ఉదార దానము

(ఒవి) మిరియాలగూడెం, అక్టోబరు ౧౧

నేడు మామిరియాలగూడెం తాలూకా అంధ్రజనసంఘాధ్యక్షులు మ.రా.శ్రీ. కె. రామలక్ష్మయ్య హైకోర్టువకీలు గారు ఉపాధ్యక్షునితోను, కార్యదర్శులతోను తాలూకాపర్యటన సందర్భమున సుబ్బారెడ్డిగూడెంవెళ్లిరి– దానపరులు నగు తిప్పనిఅచ్చిరెడ్డిగారు సంస్థకు (౧౦౦) రూపాయిలు విరాళమిచ్చి అత్యంతాదరాతిథ్యమునతో అతిథులకు అతిథ్యమిచ్చి సంస్థను ఎంతో అదరాభిమానము తెలియపర్చిరి. ఇకమనతాలూకా అభిమానులెల్లరు సంస్థకు ధనసహాయముచేసి సంఘముకు అభివృద్ధికి తేగలరని ఆశించుచున్నాము–

ఆనాటిసాయంకాలము ౫గంటలకు రెడ్డివసతిగృహమున శ్రీయుత గార్లపాటి రాఘవరెడ్డిగారి యాజమాన్యమున సభజరిగినది. కొందరు విద్యార్థులు కొందరుయితరయువకులు, జాతీయగీతములు బాడిరి, శ్రీయుత కోలోజి నారాయణరావుగారు, పండితకేశవ ఆర్యగారు, జయదేవుగారు, మరియు యితరవిద్యార్థులు మహాత్ముని గుణగణములను బాగావర్ణించిరి. వారి యుపకారమును సభకు వెల్లడించిరి. మరియు ఖద్దరు ఆధమును విపులముగా తెలియపరచిరి. మదర్శనంగారు కొన్నిపద్యముల గానిరి.

ఆదివారం సెలవు

(ఒకవిలేఖరి) [illegible]

[illegible] ప్రతి ఆదివారం సెలవు [illegible] ప్రకటింపబడినది. [illegible] మహాసభ [illegible] సెలవియ్యవలెనని తెలిపెరి

[illegible]త్సవం

హైదరాబాదు [illegible]

[illegible] ఎం.ఏ.గారు [illegible] అనువిషయముపై ఉపన్యసించిరి [illegible] అధ్యక్షతవహించిరి–

గోలకొండపత్రిక

విక్రమనామసం॥ర ఆశ్వీయుజ బ॥ ౧

గురువారము

బన్సీలాల్ కన్యాపాఠశాల

హైదరాబాదు రాష్ట్రములో రాజా సర్ బన్సీలాల్ మోతీలాల్ బహద్దరుగారిని ఎరుగనివారు లేరు. దేశదురదృష్టము వలన వారు ఐదేండ్లక్రిందట కీర్తిశేషులైరి. రాజాబహద్దరు వేంకటరామారెడ్డిగారు సెలవిచ్చినట్లుగా వారు తమ జీవితకాలములో ౪౦ లక్షల దానాలు చేసియుండిరి. హైదరాబాదులో సర్ బన్సీలాల్ వంటి కోటీశ్వరులు నలుగు రైదురుగురుకూడా ఉండిరి. వారును వ్యయముచేసిరి. అయితేవారివ్యయము దుర్వ్యయములో చేరను. వారు క్రమంగా దైన్యస్థితికి వచ్చిరి. కాని సర్ బన్సీలాల్‌గారి వ్యయమంతయు సద్వ్యయమే. పుణ్యకార్యాలకు, బీదల అన్నదానాలకు, యాత్రికుల సౌకర్యాలకు, సత్రాలకు, దేవతాపూజలకు, దేవాలయముల నిర్మాణములకు, వాటిరిపేరీలకు, వైద్యాలయములకు, విద్యాసంస్థలకు, స్త్రీలసంస్థలకు—ఎన్నని చెప్పవలెను—అసంతమైనట్టి సత్కార్యములకు వారు ద్రవ్యమిచ్చి పోయిరి. భారతదేశములో ప్రసిద్ధ వైష్ణవక్షేత్రానికి వెళ్ళినను వారినామమే అచ్చట ప్రత్యక్షమగును. సికింద్రాబాదులో వారి పేరితో ఒకపెద్ద పేటయే నిర్మింపబడెను. దానినుండివచ్చు వేన్నవేల సంవత్సరాదాయము సికింద్రాబాదు వైద్యాలయమున కియ్యబడుచున్నది. హైదరాబాదులో నొక ధార్మిక వైద్యాలయము నడుపుచున్నారు. అచ్చట డాక్టరుగారి కొక్కరికి మాత్రమే నెలకు ౪౦౦ రూపాయిల జీతమిచ్చుచున్నారు. ఇతరవ్యయాలెన్నియో దీనినుండి యూహింపకొనగలరు. ఇక శ్రీవారు విద్యాసంస్థలకు కపారముగా నిచ్చినది వేరుగా చెప్పవలసియే యుండును.

భారతదేశంలో పచ్చయప్ప, అన్నామలై, మంథెన లక్ష్మీనారాయణ, జెకె పి. సి. రాయి, రవీంద్రనాథుడు, ఇట్టివారే కొందరో విద్యాసంస్థలకు లక్షలకొలది దానముచేసి శాశ్వతముగా నడిపించు ఏర్పాట్లు చేసినారు. అట్టివారి లెక్కలో శ్రీ బన్సీలాల్‌గారు గణింపదగినవారు.

సర్ బన్సీలాల్‌గారి కుమారులగు రాజా పన్నాలాల్‌గారును, రాజాగోవర్ధనలాల్‌గారును, హిందీలో బాలికలకు విద్యాభ్యాసము మిడిల్ తరగతి వరకు చేయించుటకై ఒక రెండంతస్తుల భవనము కట్టించియుంచి దానిని తమ తండ్రిగారి పేర నామాంకితముచేసి గతవారం విజయ దశమీ శుభదినమునాడు ప్రారంభోత్సవము గావించిరి.

ఉర్దూబళ్ళున్న విశదా మరి [illegible] కేయులకు అని కొందరు ప్రశ్నించవచ్చును. నాగర లిపిలోని హిందీ మాతృభాషగల హిందూ స్త్రీలకు చెప్పించుట అవసరము. మతవిద్యయంతయు నాగరలిపిలో నున్నది. సంస్కృత పదాలు ఉర్దూలో అపస్వరాలనిచ్చి శ్రోతలను, పాఠకులను, నానావ్యథల పాల్చేయును. కావున హిందీలో విద్యతప్పదు. ఈవిషయాన్నే దృష్టిలోనుంచుకొని హిందీ వారు తమ భాషకుకూడా ప్రభుత్వపాఠశాలలలో స్థానమిచ్చుటకై కోరియుండిరి. కాని వారి దురదృష్టమువలన ప్రభుత్వమువారికి దాని అవసరము కనుపించలేదు.

హైదరాబాదు నగరములో ౧౯—౧౭ హిందీ ప్రాథమిక పాఠశాలలున్ననియు అందు ఇంచుమించు ౧౦౦౦ మంది బాలికలు చదువుచున్నారనియు పన్నాలాలుగారు తమ ప్రారంభోపన్యాసములో తెలిపినది చూడగా హైదరాబాదు నగరము హద్దుమేరకైనను ప్రభుత్వమువారు రెండు మిడిల్ తరగతులను స్థాపించి ప్రాథమిక పాఠశాలలకు సాహాయ్యముచేయుట చాలా అవసరమని తలచుచున్నాము. ప్రభుత్వము వారికీ విషయములను నచ్చచెప్పి వారితో మరొకమారు మనవిచేసుకొనుట హిందీవారి విధిగా నుండునని అభిప్రాయపడుచున్నాము.

ఆనాటి సభలో రాజాబహద్దరు వేంకట రామారెడ్డిగారు చెప్పిన రెండు భావాలు పాఠకులు గమనింపదగినవి. ఒకటి యేమన రాజాపన్నాలాలుగారును రాజా గోవర్ధనలాలుగారును రామలక్ష్ములవలె ఉదారులై తమకు దైవము సంపదనిచ్చినందులకు విశాల హృదయముతో ప్రజాహిత కార్యాలకై ద్రవ్యాన్ని బాగుగా వినియోగించుచున్నారని వారుచెప్పిన వాక్యము ప్రత్యక్షరమును సత్యము. రెండవదియేమన హిందీ బాలికలు ఉర్దూలోనే విద్యచదవవలెనని చెప్పుట వారికి కష్టముగా నుండును అన్నమాట. హిందువులలో ఆచారాలను బట్టి బాలికలు సగటుపై ౧౧ ఏండ్లకు సాధారణముగా వివాహమాడుచున్నారు. వారు విద్యాభ్యాసం ప్రారంభించుట [illegible] అనగా వారు ౫ ఏండ్లపాటియే విద్యనేర్చుకొందురు. ఈ కొలదికాలములో వారికి మాతృభాషలో విద్యచెప్పవలయునా లేక పరభాషలో చెప్పవలెనా లేక రెంటిలో చెప్పవలెనా? రెండుభాషలలో విద్యచెప్పి ఆచారం ఉపన్యాసయా విద్యాపరస్థాపనా నంతరము ప్రబలినది. [illegible] హిందువులకు కేవలం ఉర్దూలో చదువు చెప్పించుట [illegible] మాతృభాషలోను ప్రాథమిక దశలో ఉభయ భాషలలోను చదువు చెప్పించుటకు [illegible] ఉర్దూనే పసందు చేయుదుము. రెండుభాషలు చెప్పించుట [illegible] భాగమువే [illegible] మాతృభాష [illegible] పిల్లలకు చదువు చెప్పుటకన్న అపహాజము [illegible] వేరుండదు. [illegible] చేత [illegible] తరగతివరకు మాతృభాషలో [illegible] విద్య చెప్పింపకూడదు.

ప్రపంచములో ఎచ్చటను ఏమూలను ఈ "కిచిడీ" పద్ధతి లేనేలేదు. కావున బాలికలకు మాతృభాషలో తప్ప యితరభాషలను నేర్చుకొనుటకై నిర్బంధించుట హిందూ బాలికల పై స్థితిగతులనుబట్టి తప్పేయగును.

పన్నాలాలుగారు చేసిన ఈ యుదారకార్యానికి మేము వారిని మనఃపూర్వకముగా అభినందించుచూ రాష్ట్రములోని యితర ధనికులును తమ ద్రవ్యాన్ని యీవిధంగానే విద్యాపోషణకై వినియోగించి కీర్తి నంపాదించుకొందురుగాక అని సూచించుచున్నాము.

లేడీ హైదరీ స్మారకము

లేడీ హైదరీగారు మరణించుటచే రాష్ట్రమందలి స్త్రీజనాభివృద్ధికి గొప్ప నిరోధము కలిగెను. లేడీ హైదరీగారి సహాయములేని యే స్త్రీజనోద్యమము కూడ హైదరాబాదులో లేకుండెనననిన అది అతిశయోక్తి కానేరదు. వారు దేశసేవాసక్తులు, ఉత్తములు, ప్రజాహితతత్పరలు. వారు స్త్రీ సమాజోన్నతికి, వారి సాంఘికారోగ్య విద్యాభివృద్ధికి నిరంతరము పాటుపడుచుండిరి. అట్టివారి అకాలమృతివలన రాష్ట్రమునకు తీరని నష్టము కలిగెను.

ఇప్పుడు రాష్ట్రమందలి సుప్రసిద్ధ వ్యక్తులు లేడీ హైదరీజ్ఞాపకార్థమై సుమారు ౫౦ వేల చందాలు ప్రోగుచేసి స్త్రీలకుపకరించు రెండు సంస్థలను నెలకొల్పుటకై పత్రికా ప్రకటనము కావించినది గత సంచికలో మాపాఠకులు చదివియేయుందురు. అది చాల సమంజసముగాఉన్నది. మన రాష్ట్రములోని సంస్థానీకులు, జాగిర్దారులు, ఉన్నతోద్యోగులు, కోటీశ్వరులు మనసుపై తీసుకొన్నచో ఒకేగంటలో ఈ పైకం వసూలు కాగలదు. అవిధమైన వార్తనుకూడా మేము విని ఆనందింపదలచినాము. ఇట్టి కార్యాలలో హైదరాబాదీయులు ఔదార్యమునుకనబరచువారు. సర్వజనులచే గౌరవింపబడి సర్వజనుల మేలుకే నిరంతరము పాటుపడియుండినట్టి లేడీ హైదరీగారి పవిత్రస్మారకమునకై ప్రత్యేకముగా కృషిచేయవలసిన పనికూడాఉండదు. స్వయముగానే పై మహాశయులందరును తమ ఔదార్యమును ప్రకటింతురుగాక. ఇందు దేశహితమే సమ్మిళితమై యున్నది.

నాందేడు ఘోరాలు

ఒక హత్య చేసుకొన్న దానివిషయమై న్యాయస్థానములో విచారణ నొందలైనది. మహమ్మద్ ఇబ్రహీం [illegible] ను పోలీసువారు నేరము సంబంధములో [illegible] దలచి యుండిరి. జిల్లాలో అతనిని [illegible] పైవదలినారు. మరల పోలీసు [illegible] హైకోర్టులో నిగరానీ చేసినారు.

జిల్లాపోలీసు [illegible] నాజింగారైన [illegible] నాందేడుఘోరాలసంబంధంలో నాందేడులోనే [illegible] న్నారనియు [illegible] క్రష్ణ [illegible] పగిలెననియు కాని [illegible] చేయలేదనియు, [illegible] పత్రిక [illegible] నిసారు.

వకీలుగారి వింతప్రచారము

(విలేఖరి)

వరంగల్ ౮ అక్టోబరు

సనాతనులు బాల్యవివాహనిషేధశాసనమునకు వ్యతిరేకముగా విశ్వప్రయత్నములుచేయుచున్నారు: వీరికిక్కడ కుడిభుజము వయోవృద్ధులగు తూమురంగయ్య వకీలుగారు. వీరియిండ్లలో రజస్వలానంతర వివాహాలాచారణీయములుగానున్నప్పటికీ, వీరుమాత్రమీ శాసనమునకుచాలా వ్యతిరేకముగా పనిచేయుచున్నారు. వకీలుగారి వీరిప్రయత్నములందు నీరింపిడియున్నది. నేటివరకు యువకులను 'మనధార్మిక విధులందు సర్కారువారికి జోక్యమెందుకు కలుగజేసుకొనవిర్వవలయును.' అని రాజనీతితో సమాధానపరచుచుండేవారు ఇప్పుడెక్కడనుంచియో అచ్చుకొట్టి నఫారములు తెప్పించి బాలేహుజూరుకు సంతకములు పెట్టించి పంపుచున్నారు. వీటికి ఖర్చులన్నియు పైవారేయిచ్చుచున్నారట సనాతన సభసమ్మేళనపేర "సౌశల్యశాసనకర"మను పేరుపుచూపించుచు స్త్రీలసంతకములతో కొన్ని ఫారములు పంపుచున్నారు. స్త్రీలకింత విద్యావిజ్ఞాన స్వతంత్ర్యములు కలిగినందులకు(అందు వరంగలులో) మనమందరము సంతసించవలసినదే కాని అసంతకము లెక్కడిలో చేవునైనా యొకట్టుందునాలేదా అని ప్రజలసందేహము. ఇక పురుషసంతకములంతకంటె విచిత్రముగా చేయించబడుచున్నవి పాహాలుకారుల దుకాణములలోనికిపోయి మాప్పర్లనుజూచి ఫారములమీద పేరులువ్రాసుకొనుచున్నారు.

౧౫ రోజులక్రిందట కరీమాబాదు బాటప్రక్కన అనాథనవజాతశిశువు దొరకగా మహమ్మదీయసోదరుడొకడు పోషించుచున్నాడు. తల్లి యెవతెనొ తెలియదు. ఇటులనే ఒకవితంతువు సుభ్రప్రశ్వాసహితై సర్కారీదవాఖానాలో ప్రవేశించి ప్రసవించినదికూడా ఇటువంటి అవినీతికరములైన కార్యముల కళ్లారజూచుచు "సౌశల్యశాసనకరమైనది బాల్యవివాహనిషేధ"మను పెద్దమనుషులు సాధారణ అశిక్షితప్రజలనేకాక విద్యావంతులను వయోవృద్ధులునునైన మావకీలు గారినికూడావదలకున్నది. వీరికీశ్వరుడు సద్బుద్ధి నొసగునుగాక.

సనాతనుల అబద్ధప్రచారం

ఇక్కడకూడా మొదలైంది

(ఓ.వి)

సర్వారం,ఆగష్టు ౬

సర్వారం గ్రామము నల్లగొండ తాలూకాలోనిది. ఇచ్చటిజనసంఖ్య సుమారు (౧౧౫౦) ఇచ్చట ప్రభుత్వమువారొక ప్రాథమికపాఠశాల నేర్పాటుచేసినారు. ఇద్దరుపంతుళ్లు ఒకభృత్యుడు నియమింపబడినారు. ఈవూళ్ళో చెరువు ౧౩౪౭ ఫసలీలో (౫౬౫౦౦వర్షక్రిందట) తెగిపోయినది. కాని ఇంతవరకు దీనదృష్టంపుకోలేదు. మధ్యమధ్య అధికార్లువచ్చి కొల్చుకపోవుటయేకాని ఫలితమెన్నటికి తేలకేలేదు. మాదురదృష్టమో లేక అధికార్ల అజాగ్రత్తయోకాని మొన్నకూడ ఒక ఓవర్సీరుగారొచ్చి కొల్చుకొనిపోయినారు. ఈ తేపనైనా క్రియారూపందాలుస్తుందోలేదో. మా గ్రామస్థులందరకు చెరువెప్పుడుపడుతుందా అని ఎదురుచూస్తున్నారు. మోటలుకొట్టికొట్టి మాకు మాయెడ్లను విసుగొస్తున్నది, చెరువుత్వరలో చేయించి మాబీదరైతులను రక్షింతురని ప్రార్థన.

సనాతనులసంతకాలగోల ఇక్కడకు చుట్టుపట్టు గ్రామాలలోను బాగాసాగినది. ఎవరో మహానుభావుడు కొడికంటి [illegible] కక్కడప్ప(బ్రాహ్మణమహాశయుడు) విచ్చేసి తినుడెచ్చిన ఫారాలపై "మీమంచికే ఈ సంతకాలు తీసుకోవటం), సర్కారువారు మీపిల్లలకు ౧౮ ఏండ్లకు పెండ్లిచేయమని వర్ణసంకరం చేయనిస్తున్నా"రని చెప్పి గొల్లలు మొదలయినవాండ్లతో బాజార్లో వారిదిముందుకూర్చుని అగపడ్డవాండ్లతోనెల్లా స్త్రీపురుషవిచక్షణలేకుండా వేలొత్తించుకున్నాడు, ఈవిధంగా ఏమీతెల్వని స్త్రీలతో వేలొత్తించుకొని వాటినే "సనాతనసమ్మేళనా"లని ప్రకటిస్తున్నారో ఏమో. అసికింద్రాబాదుపత్రికపై బ్రాహ్మణమహాశయుని ప్రతిభావిశేషానికి ప్రబలసాక్ష్యమేమంటే తురకవాళ్లతో కూడా ఈఫారాలపై సంతకాలు తీసుకోవటం. [illegible] యుక్తవయస్సువచ్చినకాదిపది పెండ్లిచేస్తారని ఈసనాతన గ్రాందసణిరోమణి [illegible] కి తెల్వదో, లేక సంతకాలు మక్కిగా వాటన్నదురాశకు పాల్పడ్డాడో. మీరంతాఎముకొని సంతకాలుపెట్టినారు. జాత్యభివృద్ధికని

అఖిల హైదరాబాదు దినము

హైదరాబాదుదక్కన్ ౯ అక్టోబరు

నవాబ్ బహద్దర్ యారుజంగుగారు భారతదేశ ముసల్మానులందరును నవంబర్ ౧౫తేదీనాడు హైదరాబాదు దినమును జరుపవలసినదని ఆదేశించినారు. కొంతకాలముక్రిందట ఇత్తెహాదుల్ ముస్లిమీన్‌వారు హైదరాబాదు ప్రధానమంత్రిగారికి ఒక తీర్మానమును పంపియుండిరి పూర్వకాలములో హైదరాబాదుప్రభువులు బ్రిటిషువారికి ఇచ్చివేసి యుండినట్టి ఉత్తర సర్కారులు రాయలసీమ బేరారులు తిరుగా హైదరాబాదు వశంఇంగ్లీషువారు చేసి పోవలసియుంటుందనిన్ని ముందు అవసరాలకు హైదరాబాదు ప్రభుత్వమువారు మందుగుండు ఆయుధాలు యుద్ధపరికరాలు విరివిగా సిద్ధంచేసియుంచవలసిందనిన్ని తీర్మానించియుండిరి అతీర్మానమును బలపరచేనిమిత్తంగా యావద్భారతదేశములోని ముసల్మానులందరు నవంబరుగనాడు సభలుచేసి ఇత్తెహాదువారి తీర్మానాలను బలపరచవలసింది అని జ్ఞాపించినారు.ఆదినం షబేఖదర్ నాల్గవదినం. రంజాన్‌కారంభతేది.రంజాన్ పండుగదినములలో ఒకముఖ్యమైన దినము. పైగాశుక్రవారం. నమాజుదినం.

గ్రంధనిషేధం

హైదరాబాదు అక్టోబరు ౯

రంగీలరసూల్ అనుగీతములగ్రంథము నిషిద్ధమైయుండెను. సికింద్రాబాదు బుక్కుడిపోలో నుండి ౬౦ పుస్తకాలు జప్తుచేయబడెను

సనాతనప్రచారకులు గ్రామాధికారి శరణు జొచ్చుట

వారిబెదిరింపుతో బూటకపు సంతకములు తీసుకొనుట

బ్రాహ్మణపల్లి, ఆగష్టు ౫

శ్రీయుత నేరళ్ళపల్లి వెంకటరామయ్య శర్మగారు, మరియుపురుషోత్తమాచార్యులుగారు మా గ్రామమునకేతెంచి గ్రామాధికారియగు శ్రీయుత రామచంద్రారెడ్డిగారికి సేమిబోధించిరో తెలుసే శ్రీరెడ్డిగారు మావద్దకేగి శ్రీకుమ్మర కోదండరాంరెడ్డిగారు అధ్యక్షతవహించలేదని, మాగ్రామములో సభజరుగలేదని. మేము అందులో పాల్గొనలేదని యిదివరకు మీరుగోలకొండ పత్రికకుయిచ్చినవార్తసత్యమూ కేవలం యబద్ధముగా మమ్మాటికసత్యమని శ్రీరెడ్డిగారితోచెప్పగా శ్రీరెడ్డిగారు గ్రామాధికారులగుటచేయా క్రిందిసంతకముచేసిన గుప్తగారిపై ఆగ్రహపడి బెదరించి రౌడీదొనకకాగితముపై సంతకముతీసుకొని శ్రీ కె. భద్రయ్యపంతులు గారినికూడసంతకముచేయుమని బలత్కారించిరికాని అట్టిబెదిరింపులకు భీతిచెందక నేను సత్యమునకు పాలుబడెదకాని మీలాటి బూటకపువార్తలపై సంతకముచేయనని శ్రీగ్రామాధికారితోను ప్రచారకులతో వ్యతిరేకించెను

ఒకమహాశయులగార మీలాటివిప్రులు గ్రామాధికారుల శరణుజొచ్చి యీలాటిబూటకపుసంతకములు తీసుకపోవుట మువ్వాటికితగదనితోచుచున్నది.

ఇట్లు

మాడిశెట్టి కనకయ్యగుప్త

కె. భద్రయ్యపంతులు

ఈశాసనం ప్రవేశపెట్టబడినది. అంతాఒప్పినారు ఏకారణంకు తెల్యక సంతకాలుపెట్టినాము, బ్రాహ్మణుగదా అన్నారు చాలమంది. మాకింకగతితెలుస్తే మేంసంతకాలు పెట్టకపోయేవాళ్లమనికూడాఅన్నారు. ఈవిసంగామోసగించి (బ్రతుకుతెరువుకాకుంటా స్త్రీలనుకూడా) ఎన్నిచోట్ల సంతకాలుతీసుకుంటున్నారో ఎన్నిమాయనాటకాలాడుతున్నారో.

దసరా

ఈవూళ్ళో దసరాపండుగ సాత్వికంగా జరిగింపబడినది సాత్వికంగా జరిపించుటకు సాయపడిన పెద్దలకు కృతజ్ఞత. ముందుకూడ ఇదే విధంగా సాత్వికపూజలు జరిగించగలరు

గోండుల గోడు

క్రొత్తగా తెలిసిన సంగతులు

ఆసిఫాబాదు, అజారు ౩

గోండుల గోడుయందలి యథార్థమును గ్రహించుటకై ఆయా గ్రామాలకు వెళ్ళియుంటిని. ప్రేమ్ కుమార్ గారు గిన్నె ధరినుంచి తిరిగి భాగ్యనగరము వెళ్ళియుండిరి. తర్వాత కొందరు గోండులను వెంబడించుకొని మోయిందా, చింతలమాదర, మాదర, మర్కగూడెం (మామిడిగూడెం) కప్పర్లా మొవదము, మోదము, జోడేఘాటు, నావుకం, గుండిగూడెం, బాందర్‌గూడా, ఆడే దనవాపురం, ఖాత్రీ, బేల్కావు మున్నగు గ్రామాలకు వెళ్ళి, అక్కడివారి వాఙ్మూలము లను గైకొని, ముఖ్యసారాంశమును యీ దిగువ వ్రాయుచున్నాను.

ఈ గోండులలో రెండు చీలికలై ఒక పక్షము పోలీసువారిని కలిసికొనియున్నది. కొన్ని స్థానిక ఉర్దూపత్రికలు జోడేఘాటు మనుష్యులు బాబేఝురీలో దురంతములు జరిగినట్లు బహిరంగ పరచియుండెను. అవంతయు కల్ల.

౨౦౦ మంది పోలీసులును, ౫౦ మందివరకు అరబ్బులును, న్యాయాధికారి తప్ప స్థానికాధికారులు సివిల్ సర్జనుతో సహా ౩౦ మందికి పైగా బేగారిబంట్లును, మనుష్యులను, చేలలో పనియుండినను ఏమాత్రము కనికరము చూపకుండా ౪ రోజులు తమ పనిలో నుంచియుండిరి. మొదలు బాబేఝురీ జోడేఘాటుకు ౨ మైళ్లు గుట్ట క్రిందిభాగమున విడిసి, ఆ రేయుంచి ఆ తరువాత ఉదయం ౪ గంటల సమయమున గోండులను మూడుదిక్కులనుంచి ముట్టడించుకొనిరి.

అవ్వల్ తాలూకాదారు గారు కొందరు గోండులను వచ్చుటకై ఆజ్ఞాపించినంతనే నల్గురు వచ్చి ఇంగ్లాప్, మూల్, పోలీసు ఉద్యోగులకలనగలిగి డీకష్టములను తెలుపుకొనిరి. అవ్వల్ తాలూకాదారు గారు మీకు అనగా (బాబేఝురీ వారికి) గల కష్టములన్నియు తొలగింపబడును. తత్తగాము వళ్ళకు తేబాగుండును — అని సెలవిచ్చియుండిరి. అందులకు మీము "ఒకే బాబేఝురీ కిష్టములు దూరము పుటవల్ల నేమి లాభము? యీ జిల్లాలోని అన్ని తాలూకాలవారికి ఘుర్ పట్టి, నాగర్ పట్టి, చాబీనా, బంచరాయి మున్నగు కిస్తుల లో తగ్గింపులును మాఫీలును గావించిన బాగుండునని సమాధానము చెప్పుకొనుటకై మళ్ళీ పంపిన ట్టి నలుగురు గోండులను పోలీసువారు అరెస్టు చేసుకొనిరి. ఇందులకు గోండులు వారిని విడువవలసినదని విన్నవించుకొనిరి. అవ్వల్ తాలూకాదారు గారు గోండులను ఆసిఫాబాదుకు వస్తే మీ కష్టములన్నియు తొలగింపబడునని సెలవిచ్చియుండిరి. కాని అది వారికి నచ్చలేదు.

ఇక కొల్పులు తప్ప మరే త్రోవ అరెస్టుకై కన్పించనందుచే కత్వాడు జోన్నలు విసరే పర్యంతము, భర్తీ కచ్చడమును ఒక మైలుకు పైగా గుట్ట నెక్కించినంతసేపు కుంభకర్ణ బుడలెకు పాకి గుండ్లు కురియ మొదలిడెను. ౨౦ గోండుల సమూహముండెను.

అడవిలో పడి వచ్చినవారెందరో బోనపడుటలేకుకాని కాష్ఠములు వేసి కాల్చబడినట్టి శవములు నాలుగుబండ్లలో రేపలమట్టము నింపబడియుండెను. ప్రతిబండిలో ౫-౬-౭ మందికి పైగా, అనగా మొత్తము ౨౦-౩౦ మందికి పైగా నుండినట్లును కాష్ఠము ఒక పెద్ద యిల్లంత యెత్తు ఉండినట్లును, మొదట కట్టెలను పేర్చి వాటిపైన కొన్ని శవములు వేసి, మళ్ళీ కట్టెలను పేర్చి, వాటిపైన ఎక్కి తరువాత శవములను వేసి మళ్ళీ కట్టెలను పేర్చి ఒకదిక్కు పోలీసువారున్ను, యితరదిక్కులను ఆ బేగారుదార్లును నిప్పంటించియుండిరి. తుపాకులు పేల్చబడినప్పుడు మైలుకు పైగా మబ్బువలె పొగ వ్యాపించి చీకట్లు క్రమ్మినట్లుండెనట. బేగారీ బండ్లు గుట్టను తొందరగా ఎక్కాలనందుకు పోలీసువారు కొరడాలతో బడితన్ని గుద్దిరి. అందువలన నడుముపై యిప్పటివరకు నొప్పియున్నట్లు నేను స్వయముగా చూచినాను.

జోడేఘాటులో వారు రెండు రోజులుండినట్లును, ౭ మైళ్ళకు పైగా మురుగువాసన అపారముగా వ్యాపించినందుచే నీళ్లుకూడా త్రాగుటకు అసహ్యము కలిగినట్లును, జోడేఘాటువకు దక్షిణమున పడమటగల లొద్దిపై గుంపులు గుంపులుగా గ్రద్దలు పోయినట్లును, పేల్చబడిన మరుసటి రోజు పోలీసువారు కొద్ది, మీము మున్నగువారి యిండ్లలో కొరడి గడ్డపారలు, కొడవండ్లు, తుపాకులు, కర్రలు, ఢోల్ నగారాలు, ముల్లుకర్రలు, బర్చీలు మున్నగునవి జప్తు గావించినట్లును, కోళ్లు, మేకలు, నెయ్యి, పాలు, పెరుగుకూడా బేగారీలో కతీసికొనినట్లును, బేగారివారిని ఆ రెండు రోజులు తిన్నారా లేదా యని యడుగువారే లేకుండినట్లును, భయమువలన వారు ఉపాసము చేసియుండినట్లును తెలిసినది. పోలీసు అమీన్ గారు ౧౦ మందికి పైగా చచ్చినట్లును, ౧౨ మందికి పైగా గాయపడినట్లును, చెప్పవద్దని బెదరు పెట్టియుండిరని అక్కడివారు వాఙ్మూలములను యిచ్చియున్నారు.

ఇందులో దయలేనట్టిదౌర్జన్యము కలిగించుకొనట్టి నిరపరాధులగు గోండులు కూడా వివిధదౌర్జన్యములకు, దోపిడీలకు, దమ్యతలకు గురియగుచున్నారు. కొందరు అమీను గారికి లంచము ఇచ్చుకొని జమానతుపైన విడువబడినట్లును, రూపాయలు లేనందులకు అవస్థపట్టినట్లును తెలిసినది. ఒక గోండు వద్దనుంచి వచ్చినట్టి పత్రమువల్ల పోలీసు అమీను గారు ఆయా గ్రామ ప్రజలనుంచి ౭౦౦ లరూపాయలు... గైకొనినట్లు తెలిసినది.

ఇంకయితర గ్రామాలవిషయములు సరిగా తెలియకున్నవి. చచ్చినవారి సంబంధులును, భార్యపిల్లలు ఏడ్చుటకుకూడా భయపడిపోవుచున్నారు.

ఈ విషయములను గ్రహించుటకై ఆయా గ్రామములకు వెళ్ళినందులకు నాపైని గాని రెండు ప్పటులయినది. బంచరాయిపన్ను వసూలు చేయుటయందు అటవీశాఖోద్యోగులకు చాకిరాండ్లు మున్నగు వారలు తుపాకులు (శస్త్రములు) కట్టలు, మున్నగువాటిని ధరించి, పైనుండి అజ్ఞగొనివచ్చినాము. తత్తగాము వెళ్లికే బాగుండును. లేకుండిన గోండులతో సెనుని బెదరించుచు దోచుకొనుచున్నారు.

ప్రతీకనివారము ఆసిఫాబాదులో సంతజరుగుచుండుట గలదు. నిరపరాధులగు గోండులు కూడా భయపడి వచ్చుటలేదు. వందలకొలది పసులుకూడా రాక సంత అంతయు పాడుపడిపోయినది. కూరగాయలు విక్రయించువారు మిగుల బాధింపబడుచున్నారు. సరిగా పైకము లభించుటలేదు.

నేడు అనగా శనివారము ౭-౧-౫౦ లోపల పేషీయుండెను. శ్రీయుతులు పూజ్యమాన్ రామచంద్రరావు పైకాజీ గారున్ను, శ్రీయుతులు గౌరవనీయులైనట్టి రాంచందర్‌రావు అష్టేగారున్ను గోండుల పక్షమున వకీళ్లుగానున్నారు.

మరియు ఇద్దరు గోండులు పైకాజీ గారికి వారికి పూర్వమునుంచి వైరమున్నట్లును అంతేగాక రెండవపక్షమునకు సంబంధించినవారగుటచేతను, గజీకోర్టు గారిని తమవకీలుగా యేర్పాటు చేసుకొన్నారు. పేషీ ౧౪-౧-౫౦ ఫసలీ శనివారము యేర్పాటు అయినది. భాగ్యనగరము నుంచి ఒక ప్రఖ్యాతవకీలు గారు దయచేయుదురని శుభలేఖల వలన తెలియబడుచున్నది. ఇంతమట్టుకు వ్రాసినదంతయు సత్యము. నేను స్థానికాధికారులపై ద్వేషమునకలిగి యిట్లు వ్రాయుటలేదు. సర్కారీ రిపోర్టులో మరణించినవారి సంఖ్య ౧౦ మంది వ్రాయబడినది మరియు. ౯-౯-౧౦వవారి పేర్లు యేర్పాటు లేకనియు వాజుతూమ్"అనియు వ్రాసియుంచినారు. అయితే యింకేముగురిపేర్లను తెలియపరచినవి వారు ౬-౭-౮-౧౦ వవారుగా భావమును తెల్లడించుచు ఆ వని యిద్దరునూతనుల పేర్లు ఏకకాలమే సర్కారీ రిపోర్టులో లేవో వారిపేర్లను గ్రామములను మఫ్రుధంపావల్లాను వాఙ్మూలము తెల్పుచున్నది. వానికి గర్భాపురం అన్ని యను గోండ స్త్రీ చెప్పినదట వాఙ్మూలము అవస్థలు పట్టినవారిలోనొకరగు చింతలమాదరలున్న నిరపరాధుడైనను పోలీసువారి బాధలు సహింపజాలక అవస్థలుపట్టినారు.

౩ వ పేజీ చూడుడు

బాలికా పాఠశాల

ఆసిఫాబాదు జిల్లా ప్రధానస్థానము — ఇచ్చట ౫౦౦౦ మందికలరు. అందు ౧౦౦౦ మంది తురకలును ౨౦౦౦ మహారాష్ట్రులు ... ఆంధ్రులును కలరు. ఇట్లుండినను ఆంధ్ర బాలికల ప్రాథమిక పాఠశాలయైనా లేకుండుట బహుకాలో నియమములు గానున్నది. ఇటీవల ౨౫ సం॥ సంకుల మ్మ వాకరీ నూతనముగా ఏర్పాటు అయినట్లు తెలిసినది. మా బాలికలు మహారాష్ట్రుల బాలికా పాఠశాలకు వెళ్లుచున్నారు కాని అచ్చట మరాఠీ నేర్చుకొనుచున్నారు. మాతృభాషే సరిగా తెలియని బాలికలు యితరభాష నభ్యసించుట బహుకష్టముగానుండును గదా. ఆంధ్రులు మహారాష్ట్రులంతమాదంతల సంఖ్యలోనున్నను వారి ఆడుపిల్లలకైనను మాతృవిద్యను ప్రాథమిక దశలోనైనను ఒకబడియైనా పెట్టేదిక్కు లేదా యేమి?

సత్యమే జయము

యరసాని వరదారెడ్డి బసాంగడ్డం సీతారాంరెడ్డి వెంకట్టమా, విరాసతు పిండిపోలు వెంకటరామకృష్ణ దేశముఖుని పట్టీ నాగులవంచ తాలూకా ఖమ్మం ౧౩౪౧ ఫసలీలో పిండిపోలు వెంకటరామకృష్ణ దేశముఖుని పట్టీ నాగులవంచగారు చనిపోయినదున గడ్డం సీతారాంరెడ్డి దేశముఖు దస్తావేజు లేకుండటచే సన్నిహితు వారసులు యెవరు లేనందున వెంకటరామకృష్ణ గారి విరాసతు తనపేర లేక తల్లిపేర కాగలందులకు మాల్గుజారిలో దరఖాస్తు పెట్టుకొనగా యరసాని వరదారెడ్డి గారు తను యరసాని వెంకటపట్టాభిరామయ్య గారి దత్తపుత్రుడను (౨౧ సం॥ క్రిందట) వెంకట పట్టాభిరామయ్యగారు వెంకటరామకృష్ణ గారి చిన్న పుత్రుడై యరసాని గారి వంశమున స్వాంగాయు దత్తుడై వచ్చినందున వెంకటరామకృష్ణ గారి విరాసతు తనపేర కావలయునని బలవంతులైన వి. రంగారెడ్డి అబ్కారీ నాయుడు నాజం గారి ప్రోత్సాహముచేత అసత్యమైన అన్యాయమైన అక్రమమైన వ్రజతుదారి చేసినందున మాల్గుజారి వారి వద్ద దావా ... డారీ ఖారజు చేసి సీతారాంరెడ్డి గారి పేర విరాసతు మంజూరి చేసిరి ... తాలూకా సాని విశ్వప్రయత్నములైన నెంబరు మారిక తీసుకొనివచ్చి (౪) సం॥ల కాలము మాయోపాయములచే సీతారాంరెడ్డి గారిని ... చినను ... సర్ టీ. జి. టాస్కరు వంటి న్యాయము ... బహద్దరు గార్ల బారే హుకుములు న్యాయమార్గులు న్యాయమును యముగానే తేజా ... సికోటు ఫేసిక

కం. బలవంతుడ నాకేమని ... తో స్పర్థ

హించి పలుకుట మేలా — బలవంతమైన సర్పము చలిచీమల చేత జిక్కి చావదె సుమతీ.

అను నీతిని యెప్పటికిని మరువకూడదని యీ కేసు రికార్డువల్ల తేటపడగలదు.

ఇట్లు వేనగిరావు ముఖ్యారుడు

దసరా సాత్త్విక పూజ

(ఒ. వి.) రామాపురము, అజాయి౭

రామాపురము గ్రామము వరంగల్ తాలూకా లోనిది. ఇచ్చట వెలమవారిసంఖ్య అధికముగా గలదు. గతసంవత్సరము గ్రామ ప్రముఖులు సమావేశమై అన్నివర్గముల నాయకుల ఆమోదముతో దసరారోజు పశుబలిచేయుట రాక్షసకృత్యము. హిందూధర్మవిరుద్ధమని సాత్త్విక పూజ సలుపతీర్మానించి జయప్రదముగా జరిపిరి.

శానియాసంవత్సరము దురదృష్టమున కొన్ని వర్గములనాయకులు పశుబలిజరుప ప్రారంభించియుండిరి. గతవత్సరము బలిఇవ్వనందున మైసమ్మ కోపించి, చలిజ్వరముల పుట్టించెననియు, కోళ్లను చంపెననియు, గొల్లలు గొర్రెపిల్లలను బలికొరకై ఇచ్చినచో మంద హెచ్చుననియు, మూఢవిశ్వాసముల రహస్యముగా ప్రజలించిరి. వీరికితోడు చాకలి,మంగలి, మాదిగ మున్నగు పనివారలు చేరిరి.

దీనిఫలితముగా మైసమ్మ భక్తులందరు. బలి సన్నాహముల పూర్తిచేసిరి. ఈవార్త తెనగాలు నుండి బయటపడగానే బాలభజనసమాజము భజనతో రేగింపును అసమ్మతిసూచనగా మానివేయ నిశ్చయించెను. హన్మంతరావుపట్వారి గారు తమ ఇంటి ముందుజంపే అమాయక జంతుబలి అవసరము లేదని సెలవిచ్చి దసరదగ్గరకు రానని అసమ్మతి తెలియజేసిరి. ఈవిషయము తెలిసి వల్లాలరంగయ్య గారువచ్చి యీవిభేదాలలేకదీసినవారవని గ్రామప్రముఖ నాయకులకు తెల్పగోరిరి. అందరును చల్లగాఒప్పుకొని ఒకరికిద్దరు చక్రపల్లి భూమయ్య గారికప్పిపడవేసిరి. ఇందుకువారు "అందరిలో నేను అంటినికాని నావ్యక్తిగతముగా బలికావలయునని లేదు"అనిరి. వెంటనే చింతలచేరికటరామారెడ్డిమాలిపటేలు గారు మీకు నిజముగా ఇంత మతేనియో, సాత్త్విక పూజజరుప నాయకత్వమువహింపుడని భూమయ్యగారినికోరిరి దీనితో యందరిపై అహింసప్రభావము పడెను. భూమయ్యగారి హృదయమునకరగి ఉత్సాహముతో అహింసాపూర్వకముగా కార్యక్రమను సాగించి సాత్త్విక పూజ జయప్రదముగా జరిపిరి

మండేపల్లిలో సాత్త్విక పూజ

(విలేఖరి)

సిరిసిల్లతాలూకాలో చేరియున్న మండేపల్లియనుగ్రామములో ప్రజలుప్రతియేట దసరా పండుగకు కనీసము ౨౦౦ గొర్రెపోతులను ఇష్టదేవతలకుబలిఇచ్చుట ఆచారముగాయుండెను. కాని ఈసంవత్సరము దసరాకు ప్రజలలో కొంతమార్పుకల్గి అహింసాపద్ధతిని గ్రహించి జీవహింసకు బదులుగా గుమ్మడికాయలను బలిచేసినారు. శ్రీయుత భూమా రెడ్డిపటేలు గారికి మరియు వైశ్య యువకుల పట్టుదలచే ప్రజలలో ఇంతమార్పు కలిగినది.

యుద్ధసహాయార్థమై బహిరంగసభ

మహబూబునగరం

౨౭ ఆబాన్ ౪౯ ఫ. బుధవారమురోజు శ్రీ బాబుకరుణాయ అవ్వల్ తాలూక్దారి అధ్యక్షతక్రింద దకనుయుద్ధసహాయముగా మహబూబ్‌నగరులకు మించుజనముతో సభజరుపబడెను

ఈయుద్ధసహాయకమిటీ బ్రాహ్మణవాడలో శ్రీయుం. నారాయణ రావుకీలు గారి అధ్యక్షత క్రింద స్థాపించబడినది. దీనికి సభ్యులు శ్రీనివాసాచారిపుల్లారి గారు, ఏ. వన్నకేశవులుగారు కిషన్ సింగుగారు.

ఈసభకు సభ్యులందరునువిచ్చేసియుండిరి జర్మనీవారి మందగముల నుగూర్చివిచారమును, ఆంగ్లేయుల జయమునుగూర్చి దేవునిప్రార్థించిరి పనిలేక ఊరక తిరుగుచుండువారికి సర్కారుఫౌజులో సైన్యములో యువకులను ఉద్యోగులను తీసుకొనవలయునని తెలిపిరి.

ఉపకలీఫాలో షేక్ వకీలు గారు చక్రవర్తి గారికి యుద్ధములోవిజయముగలుగుటకై దేవాలయములలో మసీదులలో ప్రార్థించవలయునని కోరిరి

అవ్వల్ తాలూక్దారుగారుకూడా గంభీరోపన్యాసమును గావించి మనసర్కారువారికి తను, మన, ధనములతోసహాయపడవలయునని బోధించిరి.

పద్మశాలి యువక సంఘస్థాపన

(ఒక విలేఖరి)

సదాశివపేట, అక్టోబరు ౧౦

శ్రీ పద్మశాలి కోనటి సోమదేవుమహరాజుగారు కోరాపురంనుంచి యిక్కడికివిచ్చేసి యిక్కడ పద్మశాలీయ యువక సంఘము ఏర్పాటుచేయుటకు ప్రోత్సాహపరచిరి. అందుకు గాను యిక్కడి వాల్లుపండీలవారు శ్రీ సంగమేశ్వరదేవాలయములో యేకమై "పద్మశాలి యువక సంఘ"మనుపేర నొకక్రొత్తసంఘమును యేర్పరచిరి

గ్రామములోనుండి అందరు బ్యాండుతో ఈశ్వరుని దేవాలయమునకు సమీపమునందున్న మార్కండేయుని దేవాలయముదగ్గరకువచ్చి యిట్టిసంఘమును మహావైభవముతో పగలు ౧౦. ౨౫ నిమిషములకు స్థాపించిరి. అప్పుడు యిక్కడికి యీగ్రామం మునసబుగారు తనతో పాటుయుండుకొనుటకు పోలీసులతోసహావచ్చిరి, వారికిగూడతగినమర్యాదలు జరుపబడెను. ఇక్కడ యిట్టిసంఘము స్థాపించినందులకు అందరు తమతమ ఆనందమును తెల్యపరచిరి

సాంకేతిక శాస్త్రీయపద సమితి

హైదరాబాదు అజాయి ౭

ఉండియావిద్యా సహాలోచక శాఖవారు "సైంటిఫిక్ టరమ్సు "సాంకేతిక విజ్ఞానశాస్త్రపదాలను దేశీభాషలలో నిర్ణయించుటకై ఒక సమితి నేర్పాటుచేసియుండిరి.దానికధ్యక్షులు సైన్‌సర్ అక్బరుహైదరీగారు ఈసమితి ౧౪. ౧౫ అక్టోబరు తేదీలలో హైదరాబాదునగరములోనే సమావేశమగును. అప్పుడే సభ్యులరాక మొదలైనది. డాక్టర్ జియావుద్దీన్ అహ్మదు గారున్ను హర్బన్ సింగు గారు నగరానికివిచ్చేసినారు. ఇంకను జాన్ సార్జంటు, అమరనాథఝా రాముస్వామి, ఇనాయతుల్లా, డాక్టర్ సేన్ గుప్తా, డాక్టర్ అబ్దుహఖ్ మున్నగువారు రానున్నారు.

శ్రీరాజరాజనరేంద్రాంధ్ర భాషానిలయ వార్షికోత్సవము

హనుమకొండ, అజాయి ౪

శ్రీరాజరాజ నరేంద్రాంధ్రభాషానిలయము (హనుమకొండ)యొక్క వార్షికోత్సవము శ్రీయుత రావాడ సత్యనారాయణరావు ప్రొఫెసర్ గారి యధ్యక్షతక్రింద శ్రీవిక్రమ సంవత్సర ఆశ్వీయుజ బ॥ ౧—౨ లందు జరుగును గ్రంథాలయాభిమానులందరును తప్పక విచ్చేయ ప్రార్థితులు"

రామేశ్వరరావు
సం॥ కార్యదర్శి

ఖాదీ ప్రదర్శనము

సయ్యద అబ్దులజీజు మంత్రిగారు ప్రారంభించుట

హైదరాబాదునగరంలోని రాజా ప్రతాపగీర్జి భవనములో శుక్రవారము సాయంకాలము ఖాదీ ప్రచారసంఘంవారు గాంధిజయంతి సందర్భములో ఖాదీప్రదర్శనము ప్రారంభించిరి. సయ్యద బ్దులజీజుమంత్రిగారు అధ్యక్షతవహించిరి డాక్టరు నాజిర్ యార్జంగు గారును రాజాప్రతాపగీర్జీగారును. రాజాపన్నాలాల్ గారును. మున్నగువారు సభనలంకరించిరి.

అక్బరలీఖాన్ మాట్లాడిరి బీదలకు ఖాదీ చాలాసహాయకారిఅనియు, మనం ఖాదీకొనకుంటే బీదలుకూటికిలేక అవస్థపడుదురని చెప్పిరి. పయాంసంపాదకులకు ఖాజీఅబ్దుల్ గఫ్ఫారుగారు ఇట్టిఉత్తమకార్యాలనుగూడ సాంప్రదాయిక కార్యాలని హైదరాబాదులో భావించుట చాలావిచారకరమనిన్నీ అదిరాష్ట్రానికే హానికలిగించుచున్నదనిన్నీ ఖాదీ హిందువులకును ముసల్మానులకును సమానముగా ఉపయుక్తమైన ఆర్థిక సమస్యఅనిన్నీ తెలిపిరి.

డాక్టర్ నాజిర్‌యార్జంగుబహద్దరు న్యాయమూర్తిగారిఉపన్యాసమే అందరి ఉపన్యాసాలలో ప్రతిభావంతమైనదిగా నుండెను. గారిట్లుపన్యసించిరి ఖాదీ ముఖ్యముగా దేశము యొక్క ఆర్థికసమస్య. ఇదిరాజకీయసమస్య కాదు. ఒకవేళ రాజకీయమేఅనిఅనినను మనంభయపడవలసినపనిలేదు రాజకీయంరాజకీయం అంటేయేమి? మననిత్యవ్యవహారాలన్నీ రాజకీయాలే. ఏదేశములోకానీ ప్రభుత్వము మననుతీసుకొని సహాయపడనంతవరకు ఎంతమంచికార్యమైనా సాధ్యము కాదు. ఇంగ్లీషు దేశానికి ౧౫౦౦సంవత్సరంక్రిందటమన దేశంనుండి అపారంగా బట్టలుఎగుమతిఅగుచుండెను. తమవ్యాపారానికి అటంకమని అచ్చట ఇండియాబట్టలను ఏవ్వరున్ను కట్టకుండునట్లుగా శాసించి మిమీరిన సుంకాలను మనబట్టలపై విధించిరి. అశాసనం నేటికిన్ని వర్తించుచున్నది. ఇండియాలో చక్కరపరిశ్రమ నాశనమయ్యెను. కర్జన్ కాలంలో ఆస్ట్రేలియా జావాద్వీపాలలో నుండివచ్చే చక్కరపై సుంకము వేయకపోయిరి. పైగావాటికి ద్రవ్యసహాయం ప్రభుత్వమునుండి దొరకెను అందుచేత మనచక్కరపరిశ్రమనాశనమయ్యెను ఈఉదాహరణములనుబట్టి ప్రభుత్వ శాసనసహాయం ఏమించివిషయానికైనా కావలసియుండును. అని స్పష్టంకాగలదు. మనప్రభువుగారు మనరాష్ట్రీయవస్తువులనే ఉపయోగించుచున్నారు. వారిమితజీవనం అందరికిన్నీ తెలిసిన విషయమే వారినిమనమెందుకు అనుకరింపకూడదు. అని నవాబుగారు చెప్పిరి.

తర్వాత బూర్గులరామకృష్ణారావుగారు మాట్లాడిరి. ఈరాష్ట్రంలో అంగీకరించిన గ్రామాలన్నవనిన్నీ వాటిఅభివృద్ధికయు దేశాభివృద్ధి అనిన్నీ ఇప్పుడుప్రభుత్వమువారు పరిశ్రమలభివృద్ధికై ఏర్పాట్లు చేయుచున్నారని తెలిపినందున ఖాదీకిన్ని మంచిసహాయం చేయవలసియుంటుందనిన్నీమాట్లాడిరి తర్వాత ధూత్ గారు మాట్లాడిరి సరోజినీదేవిగారు రమణీయమైన సందేశాన్ని అంపియుండిరి.అందరి ఉపన్యాసా లైనతర్వాత అధ్యక్షులైన మంత్రి గారిట్లుసెలవిచ్చిరి.

ఈనాడు వకీళ్లు సంపాదకులు, రాజకీయనాయకులు మాట్లాడినారు. ఎవరున్నూ అనుకోనట్టి దిక్కునుండికూడా ఒకధ్వనివచ్చింది. అది నాజడ్జీఅయిన నాజిర్ యార్జంగుగారిది. నా జడ్జీలు కేవలము వింటూఉండేవారే అని అనుకొని ఉంటిని, వీరువినేదేకాకుండా బాగామాట్లాడేవానికి మొదలుపెట్టినారు ఖాదీమంచివిషయమే. కాని సెల్లనిబట్టలనే, మోటునూలుబట్టలనే వాటినికూడా సనదుపొందినచో కొనవలెను అనే నియమాలు,బాగాలేవు అందరికీని అమి అకారంభయ్యవలెను. అన్నిరంగులబట్టలు అమ్మవలెను! నూలుబట్టలేకాకుండా సిల్కుబట్టలకుకూడా ప్రోత్సాహంఇయ్యవలెను. ఔరంగాబాదు పైటన్ వంటిస్థలాలలో సిల్కుమఖ్మల్, జరీపనులుచేయుచున్నారు. ఔరంగాబాదులో నేను చేతికాగితాలు సిద్ధంచేసేది చూచినాను ఇవన్నీ కూడా మీదృష్టిలో ఉండవలెను.

ఈవిధంగా వీరుచెప్పుచూఉండగా తిర్మలీగారు లేచిఇట్లన్నారు "అయ్యా, మీరుచెప్పేవన్నీ కూడా ఖాదీవర్గనలోను దేశపరిశ్రమలలోనుచేరుచున్నవి ఇవన్నీ ఇదే ఖాదీ ప్రదర్శనశాలలోను ప్రదర్శింపబడినవి" అబ్దులజీజుమంత్రిగారు"అట్లనా"అని చెపుతూ మరికొంతసేపుమాట్లాడి సభ చాలించిరి.

ఖాదీప్రదర్శనం రాజా ప్రతాపగీర్జీ భవనంలో సుల్తాన్‌బజారు రసిడెన్సీకోటవద్ద ౧౫ అక్టోబరు వరకు ప్రదర్శింప బడుచున్నది అభిలాషులు అచ్చటికి పోయి చూడవచ్చును.

గోండులగోడు

౫ వ తేదీ తరువాయి

శ్రీయుతులు బీ-ఎల్లారెడ్డిగారు వచ్చినప్పుడు అచ్చటగ్రామమందు పోలీసువారి విడ్దిడియుండుటచే ఆసిఫాబాదలో వ్యాపించినట్టి వివిధవార్తలలో అంతయునిజ్జ కాకుండినను కొంతమట్టుకు సత్యదూరములైన విషయాలుండినను ఉండవచ్చును- ఇందులో విరికిమాత్రముతప్ప లేదు. నిష్పాక్షికమైన రిపోర్టులయినచో యెంతో బాగుండును. దయామయులును ప్రజారంజకులైనట్టిమన మ.ఘ.వ. శ్రీనిజాంప్రభువరేణ్యులవారు తప్పకుండ తమప్రియమైనప్రజలపై జరిగినట్టి దురంతములను సహింపజాలరనియే నావిశ్వాసము గుమిగూడినట్టిగోండలలో రెండుయిద్దరుమొగ్గరోతప్ప యితరులందరుమిక్కిలబాధించియుండినట్లు తెలియుచున్నది. భీముపెద్దభార్య పట్టుమునుగంచి రానున్నారు. మనకష్టములన్నియు తప్పకుండా తొలగింపబడును, తక్షణమే చేయబోవలసినదిఅని పిల్పించిరి. మనసర్కారు యెల్లుచంపుట కిష్టపడును, మనముపిల్లలము, వారు పొషణపూర్వ దయారు. ఇదిరేసుకరుణము, ఇప్పుడుతప్పితే తెరిగొకసమయమురాదని నెట్టిపరచుటచే అందరునునిర్భయముగా నిలువగలిగిరి, సర్కారువారితో తయ్యమున్నా వారెప్పుడడిగినట్లు తెలియుటలేదు. ఈమరింతసందర్భమున ఆవిబ్బులు బహుదౌర్జన్యమునుచేసినట్లు తెలియుచున్నది.

జీ. యన్- గుప్త

... ...

న్యాయస్థానములో చర్య

ఆసిఫాబాద అగాస్టు-

శ్రీయుత రాంచందర్ రావుప్లీడరుగారు వకీల్ గారు ౭-౧-౫౦ఫ.తో కాన గోండులను జమానతుపైవిడుపుడని న్యాయాధికారివద్ద నొకవిజ్ఞప్తి పెట్టియుండిరి. కాని అది నిరాకరింపబడెను. ౧౪ ఆగస్టునాడు పేషీ యేర్పాటుఅయినది,

ఈక్రింది గోండులు బ్రతికినారా? చచ్చినారా!

౧ కొర్కటపోమమర్కగూడెం (మామిడిగూడెం)
౨ మస్నె పోపు ఇందాపురం (నిశానిదగ్గర)
౩ తిరాముభీము వల ౬ ఇల్లులు ఇంద్రాపురం (నిశానిదగ్గర)
౪ భీముయొక్క పెద్దభార్యయగు భీముతల్లిగారిగ్రామముకొరఘాటు దేవాపదగ్గర
౫ కుమురాము పెద్దసోముభార్యయగు ధర్మతల్లిగారిగ్రామముకేరి బుదారంగ్
౬ మాన్కభార్యయగు గారిదేవుడుపల్లె (నిశానిదగ్గర)
౭ చాటిరావుయొక్క చెల్లెలు
౮ మాన్కతమ్ముడగు భీము భార్యయగు అచ్చుపాలు శ్రాణి పిల్లతో సహా
౧౦ పమురాము భీముయొక్క ఇద్దరుపుత్రులు ఒకపుత్రిక
౧౧ తిరాసీతోని పైకుఅనువాడు మరణావస్థలో నున్నాడు

పోలీసు ఉద్యోగులు

ఆసిఫాబాద అమీనా గారను జఫర్ అహ్మద్ గారు ఆదిలాబాదను సర్కిలీపైన పోవుచున్నారు- తేదేమాటుమురంతములసందర్భమున ఒహు పరాక్రమనుచూపినందుల ట్టిపదవిలభించియుండవచ్చునని ప్రజలువాడుకొనుచున్నారు- వీరివద్ద నొక మోటారుకారుకూడా కలదు- మంచిస్నేహితులైనారు.

ఆసిఫాబాదకు రెండుమైళ్ళదూరమున ఉత్తరభాగమునగల ఆడెలనుగ్రామంలో నుండు మేంగుమేరా మరియు పైకుమేరాలను గోవకేసునందు వారు తామువెదరింపబడి చెరి ౫౦ రూపాయలిచ్చి పోలీసులనుసంతృప్తిపరచినట్లు వారు వాజ్ఞ్మూలమిచ్చియున్నారు-

రెండవపక్షమునకు సంబంధించినట్టి వారితో పెద్దవిరాపెంగ్రామంలో జంగులను పటేలు మరియిద్దరు వెర్వేరుగ్రామాములవారు బషీరొద్దీన్ గారిని వకీలుగానియమించుకున్నారు- వీరికి యితరగోండలపై ద్వేషమున్నట్లు తెలియుచున్నది-వీరిపైన పెట్కరను సందేహము కలదు-

... ...

ఇప్పుడేవచ్చిన సమాచారము

పైనపేర్కొనబడిన నాల్గుబండ్లకొక ఇదిగాక వేరొకనాల్గుబండ్లలో ధాన్యాలుగొంపోబడినవనిచెప్పబడినది. ఆక్కడగ్రామాలలో తిరిగినచో యథార్థము తెలుసుకొనుటకు వీలుండెడిది

ఇట్లు,
జీ. యన్. గుప్త.

అయ్యో! శ్రీ హుజూరీ కాలమా!

నవాబ్ బహద్దర్ యార్ జంగ్ గారి విలాపము.

హైదరాబాదు(దక్కన్) ఆగస్టు ౭ ముల్లాఅబ్దుల్ ఖయ్యూం అనువారి జ్ఞాపకార్థంగా హైదరాబాదునగరంలో ముసల్మానులుకొందరు గతవారం సభచేసిరి. అందు నవాబ్ బహద్దర్ యార్ జంగుబహదూరుగారు తమఅంతోపన్యాసంలో ఇట్లు సెలవిచ్చిరి.

"నేటికి రెండుమూడుసంవత్సరాలకు పూర్వము రాష్ట్రములో "శ్రీహుజూరీ"కాలముండెను ప్రజలు మాట్లాడేదానికి ముందు వెనుకముందు ఆలోచించుకుంటూఉండిరి. స్వేచ్ఛఅనుట అధిక ప్రసంగముయొక్క అపరరూపమనిదలచియుండిరి. ఆట్టికాలంలో ముల్లాఅబ్దుల్ ఖయ్యూంగారు ఏ ధైర్యము ఏ సాహసంతో ప్రభుత్వము యొక్క [illegible] ము జాతియొక్క [illegible] సేవ జేసెనో ఆంగ్ల [illegible] "ఆతనికతం డేసాటి" అని [illegible] కొనిరి. ముల్లాసాహేబు ౧౦ ఏళ్ళలో ప్రభుత్వమునకు మారుగ రైతులపక్షమే తమఅభిప్రాయమిచ్చిరి. అందుచేతుదను తనఉద్యోగమునే వదలుకోవలసివచ్చెను. ఆతడురైతులపై ఎట్టిపరిపాలన చేసెనో చూడండి. నేనుఅట్టివారుండిన ఈనాడు జరుగే ఆకాంక్షపక్షులన్నీ మాయమైఉండేవి. ఈరు ముల్లాసాబుఅబ్దుల్ పాకిస్తాన్ ప్రధాన నాయకుడైన డాక్టర్ అబ్దుల్లతీఫ్ గారు, ఇస్లామీ రాజకీయములలో అబద్ధముయొక్క జాడయే లేకుండెను. నేను రాజకీయముంతేఅబద్ధము చెప్పుట యైపోయినది

బహద్దర్ యార్జంగు సూక్తిముక్తావళి

(మూ రా ము ... ప లేఖ)

నవాబు బహద్దర్ యార్జంగు బహద్దరు గారు గతవారం మద్రాసురంగ మెక్కినారు, వాక్కుతో శ్రీవారు ఉత్తరసర్కారులను జయించుకొని వచ్చినారు. బెజవాడలోనిది "ఇదినాది" అన్నారు వారిపున్యం మద్రాసులో అజే కూటలని అర నవాబిని ... గొట్టలేదు. వారియాదిశ్విజయ యాత్రలో కొన్నిసూక్తులు ముత్యాలవంటివిగా ఉన్నందున వాటినివండగామూర్పి వినానిజాంరాష్ట్ర వాసుల కర్పించుకొనుచున్నాము:

వారు బెజవాడలోచేసిన ముస్లింసభలో నిలువిచ్చినారు—ఉపన్యాసరంగం రామమోహన లైబ్రరీ. విషయం పాకిస్తాన్. ఇది యీనండలో నాయకమణి. అచ్చటవారిట్లు సెలవిచ్చిరి—"కాంగ్రెసును ముస్లిములనమ్మిరి. ... మనీషులలో మాట్లాడించిరి. ఏమిచేయుచుంటే ... దిగనేసిరి, ఇకనున్నఇప్పుడు గుర్తించిన దేమయ్యా అంటే ముస్లిములు భారతదేశంలో ఎల్లప్పుడు ... అల్పసంఖ్యాకులుగానే ఉందురు"

"ముస్లిములకు తమసంఖ్యకన్న ఎక్కువ ... ఆనిధ్యమిచ్చిరి. ఎట్లంటే ఆ యీ ... నూటికి ౧౫ ముస్లిములుంటే ౩౦ స్థానాలిచ్చిరి. ...

"విద్యామందిర విధానము, వందేమాతరం, హిందూ నిర్బంధం ముస్లిముల గొంతుకు ఉరి వేయుచున్నది."

ఈ పునాదిగల ముత్యాన్ని ఆలకించండి.

"మేము (ముస్లిములము) వేరే స్వాతంత్ర్యంకోసం ... మేము ... బ్రిటిషువారి స్నేహాన్నే ...

మరొక ముత్యం:

"మేము (ముస్లిములము) ... పాములను, రాళ్లను, రప్పలను, నదులను, దేవుళ్లనుగా పూజించేవారంకాము "నావిష్ణుః పృథివీపతిః" అని మేము చెప్పేవారంకాము"

మరొకరత్నం:

"మేమే ప్రపంచంలో సర్వతంత్రులం స్వతంత్రులం, మా దేవుడు ఒక్కడే ఒక్కడు. ...

మరొకముత్యం:

...

జర్మనుపోలెండు సరిహద్దువద్ద రష్యాసేనలు

పోలెండులో ... రష్యా ... ఇదివరకు ... తెలియుచున్నది.

నిజాంరాష్ట్ర పద్మశాలి యువజన సంఘము

హైదరాబాదు (దక్కన్), అక్టోబరు 3

స్వస్తి శ్రీవిక్రమ సంవత్సరము ... సరియగు ౧౧ అక్టోబరు ౧౯౪౦ శుక్రవారం సాయంకాలము ... గంటలకు నారాయణగూడ, మ॥ రా॥ శ్రీ హకీం నవాబు జనార్దనస్వామి గారి (ఆయుర్వేద ఫార్మసీలో "నిజాంరాష్ట్ర పద్మశాలి యువజనసంఘ" సమిష్టసభ (General body Meeting) మ॥ రా॥ శ్రీ నక్క వెంకటస్వామి గారి అధ్యక్షతక్రింద సమావేశముగావింపబడెను. ఈసభయందు హైదరాబాదు ... పద్మశాలియువకులు మరియు మహాశయులు ... సంఘనియమావళిపై చర్చించి సర్వసమ్మతముతో ఆమోదించిరి. ఈనియమావళిముఖ్యముగా స్వజాతిసంస్కరణ, మరియు సంఘోన్నతికిసంబంధించినది. సభయందు విద్యావంతులసంఖ్య ... సభ జయప్రదముగా జరిగెను.

ఎప్పుడైతే పాదములు ఎనుములవలె మున్నట్లు మాకు తేమునో

.....మీకొక టానిక్ ఆవశ్యకమనుటలో సందేహములేదు. ... ఎలియట్స్ టానిక్ ...

ఇది అద్భుతమైన దనుటలో సందేహము లేదు. ఈటానిక్‌ను "అద్భుతము" అను ...

M.M.M.

ఎలియట్స్ నర్వ్ అండ్ బ్రెయిన్ టానిక్

ఎలియట్స్ ఆస్ట్రేలియా ... ఏజంట్లు: ... కంపెనీ ... బాక్సు 760 ...

ఆలెండుదీవులలో సేనలతొలగించుట

రష్యాఫిన్లెండులకు ఒడంబడిక

మాస్కో, అక్టోబరు ౧౨

ఆలెండుదీవులలో సేనలనుతొలగించుటకు ఫిన్లెండురష్యాతో ఒప్పుకొన్నట్లును ఒడంబడికపై సంతకములు జరిగినట్లును తెలియుచున్నది.

రష్యాతరఫున మొలటోవ్, ఫిన్లెండుతరఫున ఫిన్నిషుమంత్రి ఏనికివిగారలు ఈ ఒడంబడికపైన మాస్కోలో సంతకాలుచేసిరి.

యుద్ధములో దిగుటకు అమెరికా ఉత్సాహము

బ్రిటనుకు తోడ్పడుటకై ప్రచారము

అమెరికావారు బ్రిటిషువారిపక్షమున యుద్ధములో దిగుటకు ఉత్సాహము నానాటికి ఎక్కువగా వ్యాపించుచున్నది. కొలంబియా విద్యాపీఠపు అధ్యక్షుడగు ప్రొఫెసర్ ముర్రేబట్లరు గారు తమ విద్యాపీఠపు ప్రొఫెసరులను సమావేశపరచి బ్రిటనును బలపరచుటలేదా ఉద్యోగములను చాలించుకొనిపొండుఅని ఉపన్యసించినట్లు అక్టోబరు ౩వ తేది సాయంకాలము నాటి న్యూయార్కు పత్రికలలో వార్త వచ్చినది. న్యూయార్కు గవర్నరు గారు అక్టోబరు౪వ తేదినాడు ఒక ఉపన్యాసములోను, రబ్బిషెజా గారు ఆదేరోజు ఒక ఉపన్యాసములోను అమెరికా బ్రిటనుకు ఇంకను ఎక్కువ సహాయముచేయవలెనని చెప్పిరి. అమెరికావారు బ్రిటనుకు ఎక్కువ ఆయుధ సామగ్రి పంపియు, సైనికరహస్యములను తెలిపియు, దూరప్రాచ్యములో బ్రిటనుతో కలిసి చర్యగైకొనుటకు ఒడంబడిక చేసికొనియు, బ్రిటనునుండియు, ఇతరమిత్ర రాజ్యాలనుండియు క్రొత్త నౌకా, విమానముల ఆశ్రయములను సంపాదించుకొనియు, బ్రిటను పూర్వపు అప్పులను పూర్తిగా తీర్చివేయజాలక పోయినను బ్రిటనుకు అప్పులనిచ్చుటకు వీలుగల్గుటకై "జాన్సన్ ఆక్టు" అను శాసనమును రద్దుచేయించియు—బ్రిటనుకు యుద్ధములో ఇప్పటికంటె ఎక్కువగా తోడ్పడగలదని వాషింగ్టనులో అనుకొనుచున్నారు. అమెరికా అధ్యక్షపదవికొరకై పోటీచేయుచున్న ఆరల్ బ్రౌడర్ గారు (కమ్యూనిస్టుపక్షము) అమెరికావారు రష్యాతోను, చైనాతోను కలిసి ఒక ఒడంబడికను చేసికొనుటవల్ల ప్రపంచమునకొక క్రొత్త శాంతి కలుగగలదని అక్టోబరు౪వ తేదినాడు చెప్పిరి.

అమెరికా అధ్యక్షుడగు రూజ్వెల్టు గారు అక్టోబరు ౪వ తేది పత్రికల ప్రతినిధులతో సంభాషించుచు, బ్రిటను, అమెరికాల యుద్ధపరికరాలను ఒక్క పెట్టిలోనుంచుటకై ఆ రెండుదేశములను ఇప్పటికంటె ఎక్కువసహకారముతో పనిచేయుగలవనియు, కెనడా సేనలతో చేరియుండని కెనడా పైలటులకు అమెరికాలోని ఖాళీవైమానిక శిక్షణశాలలలో రానున్న చలికాలములో శిక్షణయొసగబడుననియు చెప్పినారు.

అమెరికా ఖండరక్షణ సన్నాహములు

అమెరికా ఖండములోని ఏదేశముపైకిగాని ఇతరరాజ్యముదండెత్తివచ్చినచో అమెరికా ఖండదేశాలన్నియు కలిసి ఎదిరించే ఏర్పాటును గూర్చి అమెరికా సంయుక్తరాష్ట్ర ప్రభుత్వమువారు దక్షిణఅమెరికాలోని రాజ్యాలతో ఆలోచనలు చేయుచున్నారు. అమెరికా సంయుక్తరాష్ట్రము దక్షిణఅమెరికాలోని ఏదేశమును గాని సంరక్షించుటకు రాదలచినచో ఆదేశములోని రైల్వేలున్న గువాటిని, నౌకాశ్రయములున్నగువాటినిఉపయోగించుటకును తమఓడలు ఆదేశాలతీరములలో విదేశీయుల ఓడలలో యుద్ధసామాగ్రి, మనుష్యులు ఉన్నారాలేదాయని పరిశీలించుటకును అనుమతించెదరాయని, ఆదేశములు అమెరికా సంయుక్తరాష్ట్రముతో కలిసి అమెరికాఖండరక్షణ భారమును వహించువిషయమై అమెరికా సంయుక్తరాష్ట్రసైనిక నౌకాధికారులతో తమఅధికారులను సంభాషింపనీయగలరాయనియు విచారణచేయబడుచున్నది. అమెరికాసంయుక్తరాష్ట్రముల వారు జమైకాదీవిలో తమనౌకావిమానాశ్రయములను స్థాపించుకొనుటకు తగినస్థలాలను వెదకుటకై పంపించిన సంఘమువారు అక్టోబరు ౪వతేది చేరినారు. అమెరికా సంయుక్తరాష్ట్ర ప్రభుత్వమువారు దక్షిణఅమెరికా దేశాలకు సంయుక్తముగా అమెరికాఖండరక్షణలో తోడ్పడుటకొరకై తక్షణంగా ౧౦౦కోట్లడాలర్ల నిచ్చువిషయమై ఆలోచనలుచేయుచున్నారు.

అమెరికా కెనడాల సంయుక్త రక్షణ సంఘమువారు తమరెండుదేశాల సంయుక్త రక్షణకై ఒకవిధానమునకు అంగీకరించినారు.

అమెరికా ప్రభుత్వ నౌకాశాఖ కార్యదర్శియగు కల్నల్ నాక్సుగారు అక్టోబరు ౫వ తేదినాడు వాషింగ్టన్ నగరములో పోలీసుఅధికారులకుపన్యసించుచు అమెరికాను ఎవరు సవాలుచేసినను, దానినంగీకరించి అమెరికా సముద్రముమీదను కూడ యుద్ధము చేయగలదనియు, ఆసమయములో అమెరికాదేశములోని గూఢశత్రువు లెవరైనను అమెరికాకు ముప్పుకలిగించుచర్యలకు పూనకుండ కాపాడవలసినభారము పోలీసులదనియు చెప్పిరి. అట్టిశత్రువులను వారేమి చేయలేనిస్థితిలో ఉంచవలెనని చెప్పిరి. జపాను జర్మనీతోను, ఇటలీతోను గావించుకొనిన ఒడంబడిక అమెరికాను బెదరించుటకే ఉద్దేశించబడినదనియు, కాని అమెరికా అట్లు బెదురుకొనజాలదనియు చెప్పిరి.

ఈ ఉపన్యాసము తర్వాత, ఇంతవరకు నౌకాదళములో పనిచేయకుండ రిజర్వులో ఉన్న ౨౭౦౦౦మంది అధికారులు, సైనికులుఇపుడుపని చేయుటకు రావలసినదని కల్నల్ నాక్సుగారు ఆజ్ఞజారీచేసిరి. ఇందువల్ల ఇపుడు మొత్తము ౨౩౯౦౦౦మంది నౌకాదళములో పనిచేయగలరు. గతమహాసంగ్రామములోకూడ ఇంతమంది పనిచేయలేదు. దూరప్రాచ్యదేశములకు పోవలసిన అమెరికా నౌకాదళపువారి కుటుంబాలకు హాంకాంగులోను శాంఘాయిసోర్కులోను టికెట్టులనిచ్చుటకునిరాకరించినారు. మనిలాదీవికిపోవు అమెరికానౌకాధికారులు కుటుంబాలను వెంటబెట్టుకొనకుండ పోవుచున్నారు. ఇదిచూడగా అమెరికాధోరణి జపానుతో యుద్ధంలోకిదిగేటట్లే కనపడుచున్నది.

అమెరికాలో రూజ్వెల్టుగారు మరల అధ్యక్షుడు కాకూడదని ఇటలీవారును, జర్మనీవారును ప్రయత్నముచు, ప్రచారము చేయుచున్నట్లు రూజ్వెల్టుగారిదృష్టికివచ్చినది. రూజ్వెల్టుగారు అధ్యక్షులైనచో బ్రిటనుకు అమెరికాసహాయము చేయగలదని జర్మనీ, ఇటలీలభయము.

అమెరికాలో యుద్ధసామగ్రులను తయారుచేయు పరిశ్రమలలో నాటాలనుగలిగించు ఇతరవిధములను పనుపుబడిగల జర్మనులు మున్నగు విదేశీయులున్నారను సంగతితెలిసి ఆవిషయమై పూర్తిగావిచారణచేయుటకు ఇంటర్ స్టేట్ కామర్స్ కమిటీవారు తలపెట్టినారు. అందుకు అధికారమిచ్చు తీర్మానమును అమెరికా సెనేటువారు అక్టోబరు ౬వ తేదినాడు ఆమోదించినారు.

సర్ భన్సీలాల్ బాలికా విద్యాలయం

హైదరాబాదు (దక్కను) ఆజూరు ౧౬

దసరాదినం అశ్వీజశు ౧౦ నాడు ప్రొద్దున హైదరాబాదునగరంలో బేగంబజారులో రాజా పన్నాలాలుగారు స్థాపించిన హిందీ కన్యాపాఠశాలా ప్రారంభోత్సవము కావింపజేసిరి. సభ ౯ గంటలకు ప్రారంభమయ్యెను. అధ్యక్షులు రాజా ధరంకరణ్ బహద్దరుగారు. సభకు నవాబు అఖీల్ జంగుబహద్దరుగారును, విద్యామంత్రి నవాబు మెహిదియార్జంగుబహద్దరుగారును, రాజా బహద్దరు వేంకటరామారెడ్డిగారును సర్ వేంకట సుబ్బారావు గారును హైకోర్టు భార్యయు, ప్రజానాయకులును చాలమందివచ్చిరి. పన్నాలాలుగారు ప్రారంభోపన్యాసమును గావించిరి. తమతండ్రిగారు మరణశాసనములో ఒక ద్రవ్యనిధి నేర్పాటుచేసి కొన్ని ప్రజాహిత కార్యాలకై దానినివినియోగించవలసినదని ఆజ్ఞాపించిరని తెలిపిరి. రాజాబన్సీలాలుగారు తమజీవిత కాలములోనే వైద్యాలయం ప్రారంభించిరి. అది పూర్తియై పనిజరుగుచున్నది. బన్సీలాలుగారు హిందీభాషలో బాలికలకు విద్యచెప్పించుటకై పాఠశాల స్థాపించుటకై ఆదేశించియుండిరి. దానికి ట్రస్టీలుగా తమకుమారులనియుపరను, రఘునాథ దాసు, హరకృష్ణ, రఘునాథదాస నారాయణదాసు, రా॥ బ॥ వేంకటరామారెడ్డి ఓ.బి.ఇ లక్ష్మీనివాసరాంలాల్, బంకటలాలుగోటీకిషన్ గారలను ఏర్పాటుచేసిరి. హైదరాబాదునగరములో ౧౦౦౦మందికి మించిన బాలికలు హిందీ నేర్చుకొనుచున్నారు. కాని వారికి ఉన్నతవిద్యకవకాశాలులేవు అందుచేత యీపాఠశాలను తమతండ్రిపేర "రాజా సర్ బన్సీలాలుబాలికా విద్యాలయము" అను పేరుతో మిడిల్ స్కూలు స్థాపింపబడినది ఇందు హిందీకే ప్రాముఖ్యత యుండును. సంస్కృతము, ఉర్దూ, ఐచ్ఛిక ద్వితీయాభాషలుగా నేర్పాటుచేయబడును. హిందీపాఠ్యములు యుక్తరాష్ట్రములో పరీక్షా శాఖలలో నెచ్చటను చెప్పురు కావున అయోధ్యా అగ్రా పరగణాలలోని పాఠశాలలలోని ప్రణాళికను అనుసరించి యిందు విద్యచెప్పించెదము అని రాజాపన్నాలాలుగారు చెప్పిరి.

ఈ పాఠశాలాభవనము రెండంతస్థులది. సుమారు రెండువేలరూపాయల విలువచేయును.

పన్నాలాలుగారితర్వాత రాజా ధర్మకరణ్ గారు తమవంశానికిన్ని పన్నాలాలుగారి వంశానికిన్ని ౨౦౦ఏండ్లనుండి గాఢమగు సంబంధము కలదనిచెప్పిరి. అందుచేతతమకు ఈ పాఠశాల ప్రారంభించుటలో ఆనందమే కాక గౌరవము అనిమాడి చెప్పిరి.

తర్వాత రాజాబహద్దరుగారు కృతజ్ఞతలర్పించుచు రాజాబన్సీలాలుగారి మహౌదార్యాలను ప్రశంసించిరి! రాజాబన్సీలాలు తమ జీవితంలో లక్షలరూపాయిలు దానంచేసిరని చెప్పిరి. బన్సీలాల్ పేటకట్టించిరి. భారతదేశంలో ప్రతిపవిత్రస్థలాలలో సత్రాలు కట్టించిరి. గోబ్రాహ్మణులను ఆపారంగా తృప్తిపరిచిరి. వైద్యాలయాలు కట్టించిరి. స్త్రీలకు దవాఖానా కట్టించిరి. అట్టివారికుమారులైన పన్నాలాలు గారును గోవర్ధన్ లాలుగారును రాములక్ష్మణులవలె పరస్పరప్రీతితో ఉత్కృష్ట ప్రజాహిత కార్యాలను చేయుచున్నారు. వీరితండ్రిగారొక్కరే యింత గొప్ప కార్యాలు చేసినప్పుడు వీరిద్దరికి రెండింతల పనిని చేయవలసియుండును వీరు అనినంగా చేయునాటే వీరు సనాతనులైనను సంకుచితాచారులు కారు. అందరియందును ప్రేమకలవారు. మొన్ననే అడిగీఅడుగకముందే సంవత్సర చందా ౨౫౦రూపాయిలు హరిజనసేవాసమితికిచ్చిరి ఏసమయంలోనైనా సహాయం కోరితే వెనుకముందుచూడకుండా సహాయంచేయుచున్నారు. ఇచ్చుటఎందరో ధనికులు, సేట్లు, వర్తకులుచచ్చినారు. వారును, వీరివాదర్శము గైకొని ప్రజాహిత సంస్థలకై తమధనాన్ని వినియోగించవలెను ఈ పాఠశాల హిందీలో ఏర్పాటైనను విద్యామంత్రిగారిచ్చటనేఉన్నారు వారు ఇట్టి పాఠశాలను, ఆంధ్రోన్నత పాఠశాలను తిలకించి ప్రభుత్వ సహాయం చేయింతురని ప్రార్థించుచున్నారు—అని రా॥ బ॥ వేంకటరామారెడ్డిగారు ఉపన్యసించిరి.

సరస్వతీపూజచేసి రాజా ధరంకరణ్ గారు పాఠశాలా ప్రారంభోత్సవమును పూర్తి చేసిరి. స్త్రీలు చాలామంది వచ్చియుండిరి. వారికి పర్దా ఏర్పాటు చేసియుండిరి.

సంవత్సరము చందా ...
(ప్రకటనల వివరములకు)
... చందా
వార్తాపత్రిక
కెలప్రత్యేకము.

గోలకొండపత్రిక

Golkonda Patrika

The only Popular paper that reaches the masses in the Dominions. Best Medium for Advertisement

PUBLISHED ON EVERY MONDAY AND THURSDAY

Volume **15** **Hyderabad-Dn.** **Thursday** **17 October 1940** ***Number* 46**

మా గోలకొండ డైరీ కథ

ధన్యవాదము

మేము గోలకొండ డైరీపీఠికలో ఇట్లు వ్రాసితిమి "తెనుగుప్రచురణాలకు ఈరాష్ట్రింలో ఆదరణకలుగుటలేదు. తెనుగువారికైనా అభిమానం లేదా అంటే అదియూలేదు." కాని గోలకొండ డైరీ ప్రశాపత్తికి అపవాదం కాపట్టించింది. ఒక్క-మాసములో ౧౦౦౦ డైరీలు చేతులపైననే ఎగిరిపోయినవి. పైగా సుమారు ౧౦౦ మంది స్వయముగావచ్చి డైరీలడిగి లేవయ్యా అంటే లేవా! లేవా? అని(కుచ్చి)(కుచ్చి) అడిగి విచారపడి వెళ్ళిపోయినారు, మరియు ౧౦౦ డైరీలకు ఆర్డర్లు ఈనాటికేవచ్చినవి. కొన్నులు వ్రాయవద్దండీ అంటే ఇంకొ వ్రాయుచున్నారు మేము మొదలు వ్రాసినవాక్యాలను ఉపసంహరించుకొనుచున్నాము. ఆంధ్రులు ఆదరం చూపినారు. "ఆదరమున్నది" అనివ్రాసినందులకు మేము కృతజ్ఞులమైపోయినాము.

డైరీపీఠికలో మరొకవాక్యమిట్లు వ్రాసియుంటిమి. "మనతెనుగుసంస్థానాధీశ్వరులు తమ సంస్థానాలలో ఇట్టిడైరీలకు స్థానమిప్పించవచ్చును." శ్రీగద్వాలసంస్థాన మహారాణీ బహద్దరు గారును, శ్రీజటప్రోలు సంస్థానరాణీబహద్దరుగారును చెరి ౨౫ డైరీలను తెప్పించుకొని కృతజ్ఞతకు పాత్రులైనారు.

డైరీపీఠికలో మరొకవాక్యమిట్లు వ్రాసితిమి. "ముందు మేము ఈయుద్యమాన్ని మరింతబాగుగా సాగించవలెనా లేక చాలించవలెనా అది ఈసంవత్సరమ గోలకొండడైరీకి కలుగు ఆదరణపై ఆధారపడియుండును." మాకు ఆశ్చర్యావహమైన ఆదరణ లభించినది. మేము ఈయుద్యమాన్ని చాలించుకొనము. ఈ సంవత్సరాంతములో ఈతడవ ౨౦౦౦ డైరీలను ముద్రించగలము.

జుర్మానా

దీనికంతా మూలవిరాట్టులు రాజా బహద్దరు వెంకటరామారెడ్డిగారు. ఈడైరీకి కారణభూతులైనందున డైరీలమ్మకంకాకనిలచిపోతే వారికి ౧౦౦ రూపాయీలు జుర్మానా విధించవలచియుంటిమి. ఆపాపనుండి వారిని తెలంగాణా ఆంధ్రులు తప్పించినారు. శ్రీ రాజా బహద్దరుగారికి మారుగా మేమే జుర్మానావేసుకొనుచున్నాము. ఇకముందు ఎంతకాలమీ డైరీ ముద్రితమగుచుండునో అంతకాలమది వారికే శాశ్వతముగా అంకితమగుచుండును.

మాతప్పులు

మేము కొన్నితప్పులుచేసినాము. వానికితప్పులు గంపములో సరిపెన్నట్లుగా పదిమంది చిన్నట్లుగా మాతప్పులను బయట పెట్టుకొని ప్రాయశ్చిత్తం పెట్టుకొంటాము. డైరీలో ఈ క్రింది తప్పులను డైరీలుకొన్నవారు సవరించుకొనగలరు.

పుట	తప్పు	ఒప్పు
	... ఆజార్ నుండి	
	వె వెళ్ళవర్ ...	[illegible]
	...	[illegible]
	... గర్భాదానము	
	...	... అర్ధదేహస్తు గ౧౬౦
	...	
	...	... అర్ధదేహస్తు గ౧౬౦
	...	
	...	...ఆజార్ నుండి ...

పంచాంగములో అర్ధదేహస్తు ... గ౧౬౦ మారిన... వృషసంవత్సరము ఆషాఢ ... మాసములు, వృషసంవత్సరము అనియుండవలయును.

ముందుముచ్చట

ఈసంవత్సరం డైరీలకొన్నవారు ముందుసంవత్సరంలో దీనిని పొందవలయును. ... గం ... సంవత్సరం ... [illegible]

మానవలసినదాని

... [illegible]

మాకు వ్రాసిపంపితే వీలైనంతవరకు ఆచరించగోరుటాము.

౧. డైరీసైజు (పరిమాణము) ఇంతేఉండవలెనా? ఇంకను చిన్నదిగా ఉండవలెనా లేక పెద్దదిగా ఉండవలెనా?

౨. ... భాగము ... ఉండవలెనా? ...

౩. ఇంకొపైనా విషయాలు ... [illegible]

౪. డైరీలు ఇంతేకుండవలెనా? లేక తక్కువ చేయుమంటారా? లేక ఎక్కువచేయమంటారా? ... [illegible]

హైదారాబాదు సంస్థాన హక్కు

మొదటిపేజి తరువాయి

క్రమేణా యావద్భారతదేశప్రజలు అయియుండవలయును, ఇదిఆచరణసాధ్యముకాని ప్రణాళికయని మీరు త్రోసివేయరాదు, నేనుఆచరణప్రధానుడనని వారిఅంపు. కాంగ్రెసుకనవిధానమునకు కట్టుబడిపనిచేయుచో, ఈరోజాగగనకుసుమమువలెనున్నది రేపుమనోహరవాస్తవము కావచ్చును. నాప్రణాళికలోమానవుని ప్రతిభగాని, నిర్మాణశక్తిగాని వ్యర్థపడవు. మానవునిహక్కుఅనుగురించి హెచ్. జి. వెల్సుగారు పంపినతంతీసందేశమునకు నేనిచ్చినసమాధానమునిట్లువ్రాసెదను.

"మీతంతిసందేశమందినది. మీఐదువ్యాసాలను చూచినాను. మీదితప్పుత్రోవయని చెప్పనిందు. మీరు చెప్పినదానికంటె మంచిహక్కులపత్రమును నేనువ్రాయగలను. దానిపోనకు దేవడగును. ప్రచారమునలో, ప్రజాప్రబోధమునలోమీరుద్దేశించియున్నచో మీరుతప్పత్రోవప్రారంభించినవారే. నేనుసరియైనమార్గము చెప్పెదను మానవునివిధులపట్టికతో ప్రారంభించుడు. అపుడు రాత్రివెంటనే పగలువచ్చినట్లు హక్కులుకూడ రాగలవని నేనుగట్టిగా చెప్పగలను. నాచిన్నతనములోనేను నాహక్కులను నిల్పుకొనుటకై పెద్దలుపెట్టితిని, కానినాకేదియు, తుదకునాభార్యపైకూడలేదనికనుగొంటిని. కొట్టినాభార్యయెడను, బిడ్డలయెడను, మిత్రులయెడను, సహచరుల యెడను, సంఘముయెడను నాకుగలకోరికల తెలిసికొనిఆచరించుటకుప్రారంభించితిని. ఇప్పుడునాకు అప్రుటికంటె ఎక్కువనాకు తెలిసినదేవ్వరైయున్న ఏనరకం ... ఎక్కువహక్కులున్నాకు గలనని ... [illegible] నాకు తెలియదని మీకుచెప్పెదను."

సేవాగ్రామం, ౫-౧౦-౪౦

రాకలు

హైద్రాబాదుకక్కాన్ అజారు ౧౦ ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ సరిహద్దు గాంధీగారు హైద్రాబాదు నగరానికి స్వంతకార్యం పైనేవచ్చినారు. ... ఇప్పటి... ... [illegible] హైద్రాబాదునకు వచ్చియున్నారు.

మహత్తర పౌరాణికచిత్రము

కుబేరావారి

భక్త

మార్కండేయ

(తెలుగుభాష)

శ్రీరంజని ● గగ్గయ్య

నటించిరి.

అక్టోబరు 19 శనివారం ప్రారంభం.

రాయల్ టాకీస్

(సుల్తాన్ బజారు)

హైదరాబాదు - దక్కన్.

వైట్ దీవిప్రాంతములో గొప్పనౌకా యుద్ధము

బ్రిటిషుజర్మను నౌకలయుద్ధము

స్టాక్‌హోమ్, అక్టోబరు ౧౨

ఇంగ్లాండు సముద్రతీరప్రాంతమున వైట్ దీవికడ ఒకజర్మను ... జర్మనునౌకలకును బ్రిటీషునౌకలకును తీవ్రమైనపోరాటముజరిగినదని బెర్లిన్‌లో అధికారులు ప్రకటించినారు.

కొన్ని బ్రిటిషునౌకలు ... ... [illegible] తెలియుచున్నది.

ఈపోరాటమునుగురించి ... [illegible]

మాల్టావద్ద గొప్పనౌకా యుద్ధము

అక్టోబరు ౧౧ వ తేది మాల్టావద్ద ఇటలీనౌకాదళమును ... గొప్పయుద్ధముజరుగుచున్నది. ... [illegible]

రష్యావైపనివేధమును అమెరికా తొలగించుట

బ్రహ్మాండమైనయంత్రపరికరాల సరఫరాకు అనుమతి

వాషింగ్టన్, అక్టోబరు ౧౨

అమెరికా సంయుక్తరాష్ట్రాల ప్రభుత్వము సోవియట్‌రష్యాకు ౨౦ లక్షల డాలర్లవిలువగల యంత్రపరికరాలను విడుదలచేసినది. ఈయంత్ర పరికరాలుని ... [illegible]

"మెరికైమీము కమీషను" వారు సోవియటు రష్యాకు ఒకలక్షటన్నుల పరిమాణమువరకూ ... రికత్టాంకులను సమకూర్చుటకు ఆమోదించినట్లు తెలుస్తున్నది.

హె. ము. ప. నిజాం స్టేటు రైల్వే

రంజాన్ తగ్గింపులు

26 అక్టోబరునుండి 5 వ నవంబరు వరకు ఒకటి, రెండు, మూడు తరగతులలో తగ్గింపురిటర్న టిక్కట్లు త్రూగాను, లోకల్‌గాను ఈక్రిందిరేట్లతో ఇవ్వబడును.

1, 2 తరగతులు	ఒక ప్రయాణపుచార్జికి 1-1/8వంతుతో రెండుప్రయాణములు.
3 వ తరగతి	ఒక ప్రయాణపుచార్జికి 1-1/2వంతుతో రెండు ప్రయాణములు.

కాని తగ్గింపుధరలు ఒక్కొక్క టిక్కట్టుకై యీక్రింది కనీసము చార్జీలకు తక్కువగా యుండగూడదు.

	రూ. అ. పై.
1 వ తరగతి	16-13- 0
2 వ తరగతి	8- 7- 0
3 వ తరగతి	2-12- 0

ఏ ప్రదేశమునకైనను రెండు ప్రయాణములచార్జి, పై చెప్పబడిన కనీసము చార్జీలకంటె తక్కువగాయున్నచో రెండుప్రయాణముల చార్జియే వేయబడును.

ఈటిక్కట్లతో తిరుగు ప్రయాణమును 17 నవంబరు 1940 నేడి అర్థరాత్రిలోగా పూర్తిచేసుకొనవలెను.

ఇతరవివరములకు:— చీఫ్ కమర్షియల్ మేనేజరు.

Printed and Published by, G. Ramakrishna Reddy at the Golkonda Power Press Hyderabad Dn. Editor- S. Prathapa Reddy B. A. B. L.